రోషనార:

నెం. 121

గ్రంథకర్త:

సోమరాజు రామానుజరావుగారు.



ప్రకాశకులు:

కాయల కన్నయ్యానాయుడు అండ్ సన్సు,

ప్రొప్రైటర్సు:

శ్రీ రామకృష్ణా బుక్కు డిపో, ఏలూరు.



మొదటి కూర్పు 1000.

II

పద్మినీలోక బాంధవము.

ఇది యొక సాంఘిక నాటకము. యీనాటక మిదివర కెవ్వరిచేతను వ్రాయబడి వెలువడలేదు. కొత్తప్లాటు నటకులకు సులభముగా రంగస్థలానుకూలముగా వ్రాయబడనది. ప్రతులు స్వల్పము. నేడే కార్డు వ్రాయుడు. చదివి యానందింపుడు. వెల రు 1-0-0 మాత్రమే.

వైరాగ్య సుధానిధి-ఇందు వేదాంత కీర్తనలు, కందార్థములు, కొన్ని సమశ్యలు, తత్వములతో యలరారుచున్న నీపొత్తము వెల 0-4-0.

నందనందన శతకము (నం॥ జగన్నాథకవి) 0-2-0.

భక్తచింతామణి (వ॥ సుబ్బారాయుడు) 0-5-0.

రామరాము... ...డు) 0-2-0.

...లోల శత

III

ఈనాటకమునందు వచ్చు పాత్రములు.



శివాజి—(కథానాయకుడు.)

మోరోపంతు—శివాజి ముఖ్యమంత్రి.

రామోజి. నేతాజి. గంగాధరుడు. త్ర్యంబకరావు.	మహారాష్ట్ర నాయకులు.

మోఅజీము—ఔరంగజేబు కుమారుడు.

విక్రమశింహుడు. రామశింహుడు. జయశింహుడు. మీర్ జుమ్లా.	మొగల్ సేనాధిపతులు.
రజాక్. దావూద్.	అడవిదొంగలు.

స్త్రీలు.

రోషనార—కథానాయిక.

దిల్ ఖుష్. హుషారి.	వేశ్యలు.


ద్వారపాలకులు మొదలగువారు వత్తురు.

ప్రకటన.


ఈగోపహార నాటకము యొక్క కాపీ రైటు హక్కులు ప్రకాశకునకే చెందియున్నవి గాన నిందు పద్యములు పాటలుగాని నితరులు ముద్రింపకూడదు. అట్లు చేసిన మా నష్టమునకు బాధ్యులగుదురు.

ఏలూరు,
12—2—28.

ఇట్లు,
కాయల కన్నయ్యానాయుడు & సన్సు,
శ్రీ రామకృష్ణా బుక్కు డిపో.



రోషనార



ప్రథమాంకము.

(రాయగడము నందలి సౌధము.)

ప్రి॥ శివాజి-మోరోపంతు.

శివా—అమాత్యశేఖరా !

చ. రణమున నొక్క చేయి తెగి రక్తము వెల్లువయై స్రవింపగా
పెనగి రణాంగణంబునను, వేరొక చేత శరంబు దాల్చి భీ
షణముగ, నుగ్రసంగరము సల్పు మరాఠుల విక్రమంబు దు
ర్జనుఁ డవురంగజేబెరుగరాడె, యెుడల్ మఱపొందినాఁడొకో !

కాక, ఎఱిగియెఱిఁగి యాతఁడు భీమహార్యత కరాళమున శిరంబిడ నుద్యోగించెనా ?

సీ. మున్ను తోరణ దుర్గమును జయించిన భీక
రంబైన నాదు ఫిరంగిధాళ
అబ్దులువంటి ద్రోహాత్ముని గాళికి
నర్పించినట్టి శాతాసిబలము
అప్జులుఖాన్ కండ లట్టెపేవులతో బె
కల్చిన పులిగోళ్ళ కఠినలీల
సైనిక వితతితో షైస్తఖానునిఁ గొట్టి
వటి నాబలముల పట్టుదలయు

తే. గీ. రణమటన్న కేళీవిహారంబుగా జ
రించి చెండాడు, మా మావళీలఘాళ
మఱపుఁ గొనెనేమొ గడసరి తుఱక నేడు
దండుఁగొనిరాగ మహారాష్ట్ర ధరణిమీద.

మోరో—మహారాజా! ఔరంగజేబు పరిపాలనమున అందిన జుట్టును అందకున్న కాళ్ళను గదా!

శివా—నిజము నిజము.

సీ. సేనల గనుమలో జేరిచి రాజసిం
హావనీశుఁడు దునుమాడునాడు
ఔరంగబాదులో నడలక నేతాజి
యవనుల చేతు పన్నడుగునాడు
నిజమందిరమున బంధింపగా మోసాన,
గడుసుఁ దనాన వెల్వడిననాడు
ఆవజీర్గడకోట కదిశిరః ప్రకరంబు
ల, మురారి తోరణాల్గట్టునాడు

తే. గీ. డీలుపడి యోడిపోయి గగ్గోలు గాంచి
సంధికయి రాయబారముల్ సలుపు నాట
గోలె మహారాష్ట్ర నామంబు నాలకించి
దాటి రాడయ్యెగా తన కోటపరిధి.

మోరో—దేవా! చక్కగా నాలోచింప, బేబరు మొదలుకొని యింతవరకు విఖ్యాతముగ సాగి వచ్చుచున్న యీ మొగ

లాయి సామ్రాజ్యము నేటికీ యాలంఘిరు పరిపాలనమున నంతరించునని తోఁచుచున్నది. కాని,

గీ. నాళి సుధగల్గు నారావణాసుకు నటు
తరుగ కత్తుయుగతిమొల్చు తలలతోడ
పెరుగుచున్న యీనీచుని విడచునెడల,
మనకు శాంతి లభింపదో మానవేంద్ర!

(సేవకుఁడు ప్రవేశము.)

సేవ—ఛత్రపతి శివాజీప్రభునకు జయము.

శివా—ఏమి విశేషము.

సేవ—ద్వారమం దెవ్వరో రాజపుత్రుడట! దర్శన మపేక్షించు చున్నారు.

శివా—రాజపుత్రుల యందు మనకు మిత్రు లెవ్వరున్నారు?

(రామసింహుఁడు ప్రవేశము.)

రామ—మహాత్మా! మీపలుకు భావ్యమా? నేను రాజపుత్రుడ గానా? మీమిత్రుడను గానా?

శివా—ఓహోహో! బహుకాల దర్శనము! రామసింహ మహాశయా! స్వాగతము.

మోరో—అయ్యా! నమస్కారము.

శివా—రామసింహ మహాశయా! నాటికి నేడుగదా తమ దర్శనము.

ఆ. వె. మంచిమాటలాడి వంచించి పాదుషా
పిలచి నన్ను చెఱనుఁ బెట్టినపుడు

మీదయారసమున గాదె స్వేచ్ఛాలాభ
మందినాడ జయముఁ బొందినాఁడ !

మోరో—ఈకథ యంతయు నేను వింటిని. నేడు తమ దర్శనమున ధన్యతఁ గంటిని. కావున సర్వ మహారాష్ట్ర మహాజన పక్షమునను మన ఛత్రపతి రాజేంద్రుని పక్షమునను మీకభివాదనములు.

రామ—సచివోత్తమ ! అదియంతయు శ్రీ శివాజీమహారాజు చాతుర్యముచేతను, అనితరదుస్సాధ్యమగు బుద్ధిబలముచేతను నిర్వహింపఁబడినది. కాని, నే నొనర్చిన కార్యము మిగుల స్వల్పమైనది. కావున నేనీస్తుతికి పాత్రుఁడనుగాను.

శివా—రామపాల రాజచూడామణీ !

రామ—అయ్యా ! ఎవ్వరు ? రాజచూడామణి !

శివా—అట్లనెదరేల ? మీరుకారా ?

రామ—మేమురాజులమని చెప్పుకొని తన్నామమునకైనఁసిద్ధులమగుట మిగుల పరిహాసకార్యము !

శివా—ఎందుచేత ? జయపురము మీరాజ్యమేకదా !

రామ—అంతమాత్రమున రాజనామమున కర్హుఁడనగుదునా ?

సీ. రాజిల్లినంతనే రాజయ్యెనేని తా
నుడువీథిపై చంద్రుఁ డొక్కరాజు
రాణిగల్గినయంత రాజయ్యెనా చీట్ల
పేకలో గల్గు నిస్పేటురాజు

పగలు ధరించినంతనె రాజగునయేని
కంసాలిచేతఁ గల్గదె తరాజు
ప్రజలున్నయంతనే రాజైన కాకిబం
గరు గద్దెగల పాటకంపురాజు

తే. గీ. ఇలను నేదియేని హేతువుచేత రా
జగుట గౌరవార్హమగునె? చెపుమ!
రాజబిరుద మొకట శివాజీమహాత్మున
కర్హమగు స్వతంత్రుడైన కతన.

శివా—స్వతంత్రుఁడనైనందున నాకు రాజనామ మర్హమనుచున్నారు.
తమరు మొగలాయీల పరిపాలనమున నస్వతంత్రభూతమున
కాహుతికాలేదుగదా!

రామ—ఏమని చెప్పుదును?

గీ. రాజపుత్రాన్వయంబున రాజవదన
లందఱు మొగల్ జనానాలయందు తురక
బీబులకు మారుగా శిరంబులను ముసుగు
లను దగిల్చిరి! దుర్యోగమున మహాత్మ!

మాగతులే యిటులుండ మాసామంతరాజుల గతులెట్లుండునో
యూహింపనేవచ్చును! మహారాజా!

గీ. బహుదినములకు వెక్కసంబోల్పడినయట్టి
హైందవ స్వతంత్ర్యము లభ్యమునొనర్పఁజేయు
శ్రీ శివాజీ జనించె నీ క్షితిననట్న
పలుకు నీమూలమునవెకా సిలువవలయు.

శివా—మీ [illegible] యనుకొనుటయే.

రామ—స్వ [illegible] గదా!

శివా—మీ [illegible] గల రాజేంద్రుడు లే నే లేదా?

రామ—మీ [illegible]! [illegible] దివ్యకాంతు లతో [illegible] శక్తి కలదు.

శివా—ఎవ [illegible] నా?

రామ—[illegible]!

గీ. [illegible] ధన్యాదికుల
[illegible] నిక దుస్తరము
[illegible]
[illegible] నక్షత్రకండో.

శివా—ధన్యో [illegible] భరతమాతయు ధన్యా [illegible]

రామ—[illegible]!

గీ. [illegible]
[illegible]
[illegible] సాదిపోరి
[illegible] కొనవె!

[illegible] ?" అనగూడదా!

రామ—[illegible]

శివా—శ్రీ[illegible]! [illegible] సా[illegible]వని [illegible]రూనమే యిట్లని పించు[illegible].

రామ—[illegible] తీరము. [illegible]ల భీతిచెందు నట్టిదే. అందు చేతనే [illegible] “[illegible] రాలుక” యను పేరిడిరి.

మోరో—అది [illegible] సా[illegible]! [illegible].

సీ. యువనను లసి[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
ధరణిపై హైందవ [illegible]
[illegible], [illegible] [illegible]
[illegible] చతురత [illegible] [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]

తే. గీ. [illegible] [illegible] నొసత్తె
[illegible] [illegible] యువ్వ్రహించిఁ దాల్చి
[illegible] [illegible] సరిసినాఁడు
[illegible] [illegible] బుగాదె!

రామ—[illegible]! [illegible] [illegible] సార్థకమే కాని, [illegible] [illegible] పిచ్చి [illegible] [illegible]

శివా—[illegible]! [illegible]

రామ—ఎఱిగించుచున్నాను వినుఁడు.

గీ. పిల్లను దురకకు బిహారిమల్లుఁడిచ్చె
మానసింహుఁడు తురకలఁ బూనికొల్చె
నిరలిపవురు నాయింటి వారలగుట
బహుళ దుర్యశ మిత్రుఁడు నాపైనఁ బడెను.

హృదయము సమ్మతించినను సమ్మతింపకున్నను దేశకాల పాత్రముల కెదురాడజాలక నేనును, ఔరంగజేబునకు సేనానినై యున్నమాట వాస్తవము. ఈవిధముగా నా కులమంతయును, దేశ ద్రోహకార్యములచే నాకులంబయ్యె. ఈపాపంబు దీఱుటకు నేను దేశసేవ గావింప నుద్యమించితిని. మహమ్మదీయ సేనానినగు నేనీకార్య మొనరింపఁ దలచుట పరిహాసమూలకమే.

శివా—పరిహాసమెట్లగును! కాలమొకరీతిగా నుండునా? తరువాత.

రామ—ఇందులకు రెండుమార్గము లాలోచించితిని. మొదటిది నా యుద్యోగమును మానుకొని దేశసేవ చేయుట. రెండవది ఉద్యోగమందుండియే దేశముం గొలుచుట. ఇప్పటి స్థితిగతుల నాలోచింపఁగా రెండవమార్గమే యుక్తముగ నున్నటులున్నది. సేనాతని సైన్యమందే యుండి, యాతని రహస్యములను మీకెఱిగింతును. సమయము వచ్చెనేని ప్రత్యక్షకక్షకు తెగింతును. మీరు నాపలుకులు విశ్వసించి, నన్ను మీమిత్రునిగఁ జేర్చుకొందురా?

శివా—రామసింహమహాశయా! మీప్రయత్నము సంస్తుతిపాత్రము. మీరు స్వప్నమందైన ననుమానింపవలదు. ఈక్షణము మొద

టకొని మీరును నేనును భవానిసాక్షిగా మిత్రులము. (చేతిలో చేయివేయును.)

రామ—దేవా! ధన్యాత్ముఁడ నైతిని. (2) సిద్ధసంకల్పుఁడనైతిని... కాని, నాయందు స్వామిద్రోహ దోషమును మీరారోపింపరా!

శివా—రవంతైన నారోపింపను ఏమనిన,

గీ. రాజనీతిని విడి యీపురంగ జేబు
సంధులనుఁ బాటిసేయక సంగరంబు
సేయనొల్లక మోసంబు జేయుచుంట,
నతనికీ ప్రతిఫలము మేలగును గాదె.

రామ—నిజానిజంబు లెఱుఁగి యాలోచించిన వారందఱు నిట్లా డురాత్ముని హృదయము నెఱుఁగక పోరు.

శివా—మనపూర్వులీదుష్టరాజనీతి సూత్రముల నెఱుఁగక చాల మోసపోయిరి.

రామ—ఔను. మీమాటయును కొంత నిజమే! ఎప్పటికప్పుడు "తుక్కకాలునకుఁ జెప్పుదెబ్బ" యనుచు వారి దోషములను వారి కప్పగించుచుండిన నీతురక లింతగా చెలరేగియుండరని తోచుచున్నది.

శివా—

సీ. దొరికిన ఘోరీని దురమునం పృథ్వీత
లేశుఁడప్పుడె గొంతు గోసియున్న

స్థానేశ్వర రణంబు దప్పి మహాజన
యుత నాశనముగల్గ కుందునుగద !
చిత్తూరి లక్షణ సింహుండు పద్మిని
నరయుచో ఖిల్జిని వరకియున్న
కాంతలంతయు మహాగ్నింబైన యగ్నిలో
మండిపోవుట గల్గ కుందునుగద !
తే. గీ. నిర్మలములైన మనయార్య ధర్మములను
హిందువులు మఱువక జ్ఞాన హీనులగుచు !
ఘోరి సామ్రాజ్యములు గోలుపోయినారు
కలియుగపు నీతి నెన్నడు గాంచగలరో !

రామ—రాజేంద్రా ! ఇట్లు ధర్మపాలకులై సంచరించినను, మన హిందువుల పట్ల తురకలింతైనఁ గనికరించిరేమో చూచి తిరా !

సీ. రణరంగమునఁ బృథ్వి రాజోడి చిక్కిన
ఘోరి దురాత్ముడై గ్రుడ్లుదీసె
దురమున దొరికిన హరిపాలదేవుని
ప్రేమంబు విడి ముబారకు వధించె
బహిరాముఖానుఁడు, బలవంతముగ హిమూ
తల రెండగు విధానఁ దరిగివేసె
సంగరమందు నిజాంశాహి రామరా
జు శిరంబు కుంతపు కొసనుగ్రుచ్చె
తే. గీ. ఎదిరి బలమొకింత హీనమైనంతనే
యదనెఱింగి, యల, మహాత్ముదీయు

లేపుమీర చంపిరే కాని మనవారి
మంచిజూచి కనికరించినారె?

మోరో—మహాప్రభూ! ప్రస్తుతము కర్తవ్యమేది?

శివా—నిజమే! ఇప్పుడదియే యోచింతముగాక! రామపాలమహాశయా! మీరీ యాలోచనమున మాకించుక తోడ్పడవలయును.

రామ—దేవా! ఇప్పుడు శత్రువు నెడలఁ బ్రయోగింపఁ దగినది భేదోపాయమే యని నాకుఁ దోఁచుచున్నది.

శివా—ఎట్లు? భేదోపాయమే సాధ్యమందురా?

రామ—తప్పక.

శివా—విశదముగఁ దెల్పుఁడు.

రామ—సింహగడమున కుత్తరదిక్కుగా సుమా రరువది క్రోశముల దూరమువం గల, యౌరంగాబాదును ముఖ్యస్థలము చేసికొని ఆలంఘీరు నగ్రిసుతుండగు మోఅజీమును నాతఁడు చతురంగ బలసమేతుఁడయి తాను ముఖ్యసేనానిగను, నేను, జాద్పురపతి యగు యశవంతుఁడును. సహాయులముగను నుండుట నెఱుంగుదురుగదా.

శివా, మోరో—ఎఱుఁగుదుము.

రామ—వారిలోన మోఅజీము భండనమున నిలచిన పరాక్రమశాలి యే కాని అంతటివిషయలంపటుఁడీజగంబున లేఁడు. జారుడు, క్రూరుఁడు. పరీక్షింపకయే పరులను నమ్మువాఁడు. యశవంతసింహుఁడు ధన దాసుఁడు కావున నీరెండుపాయములచేతను, ఇదరను వశపరచుకొనవచ్చును.

శివా—ఔను. మానవుని గుణపరిపూర్ణతయం దేమాత్రము లోప మున్నను వశముకాక మానదు.

రామ—తదుపాయము నాలోచించు భారము మీదుదియే.

మోరో—మాప్రభువుగా రుపాయమునకు నిధులుగదా!

శివా—(ఆలోచన చేసి) మిత్రమా! ఉపాయమును తగినట్లే స్ఫురించినది. మీరు వెంటనే బయలుదేరి మీ సేనలం జేరుకొనుడు. నేను నేటి కారవనాటికి సరిగా మోఅజీం యశవంతులకు వెలలేని సువర్ణమౌక్తికాభరణముల నంపెదను. మీ పేరిటఁ జెరియొక పుత్తరము గూడ నంపెదను. ఇవి యన్నియు వారికి మీరందఁజేయవలెను.

రామ—చిత్తము.

శివా—ఏకారణమున నైన వారొక వేళ నాబహుమానకృతుల నాదరింప ననుమానించిరేని, మీరెల్లరుఁ గారణాంతర పరికల్పనము చేసి తుద కథమపక్షమొక పక్షమైన దినముల వరకైన తమ ముఖ్యస్థానము నుండి కదలకుండ నిలుపఁగలరా?

రామ—ఆ-ఆమాత్రము చేయఁగలను.

శివా—ఆపాటి సహాయము మీరు చేయఁగల్గినచో నేనీలోపల కొన్ని కార్యములు సవరించుకొందును. సింహగడమును మీ తండ్రి జయించిననాటనుండియు మొగలుల చేతియందే యున్నది. నేడు పూనాకు చాకణదుర్గము నుండి వచ్చు మార్గమున మిగుల కష్టము గల్గుచున్నది. సింహగడము మహారాష్ట్రమున కాయువుపట్టు. మరియును మహారాష్ట్ర దుర్గములకుఁ

కేంద్రస్థలము. ఇందున్నవారు చుట్టునున్న దుర్గములను సాధిం
పఁగలరు. కావున దీనిం దొలుత జయింపవలయును.

రామ—చిత్తము. అట్లయిన నింక నేనరిగి వారిని లాలించుచుందును.
ఈపదునైదు దినములలోను, మీకార్యసాధనము చేసికొ
నుఁడు.

శివా—మంచిది. మహాశయా! ఇఁక సెలవు.

రామ—నాకే సెలవీవలయును.

శివా—చిత్తము.

రామ—సచివసత్తమా! సెలవు.

మోరో—చిత్తము.

రామ—(౩) (నిష్క్రౌ॥)

(సేవకుఁడు ప్ర॥)

సేవ—జయము. జయము. మహారాజా! దేవర దర్శనార్థము తానా
జీమాలసురేగారు వచ్చినారు.

శివా—తక్షణము రమ్మనుము.

సేవ—(నిష్క్రమింపగా తానాజీమాలసురే ప్ర॥)

తానా—దేవా! సచివాగ్రణీ! ఇరువురకును వందనములు.

శివా—మిత్రుఁడా! నీచేతిక్రింద సేనలు సేమమా! ఏటికి సిగాశ ?

తానా—మహారాజా! రాయగడమున కెనిమిది క్రోశముల దూర
మున నుత్తరముగా ముప్పదివంచి తురకభటులతో నొక పల్లకి
మాకుఁ గనఁబడినది. అది మోఅజీము పల్లకి యనుట నిస్సందే
హము. మన సంధిపరతులను మంటిపాలు జేసి మరల కయ్యా

మున కిత్యుకొనిన యారంగజేబునకు శాస్తిగా మనమీ పల్లకిం జట్టుకొందమా ?

శివా—(ఆలోచించి) మిత్రుడా! పల్లకిని బట్టుట శ్రేయస్కరమే. యేమందువేని యందలివ్యక్తి మోఆజీమే ఐనయెడల సలంఘ్యము నతిసులభముగ నాడింపఁగలము. కావున సేనాధిపా! మీరు రేపు సాయంకాలములోగా పల్లకి నీకోటఁ జేర్పవలయును. చేర్చినవెంటనే నాకా సంగతి రెలిఁగింపవలయును.

తానా—చిత్తము.

శివా—మరియొకమాట! పల్లకీయందున్న వారెవ్వరో యను సందేహముగాని, వారికి రవంతైన నపకారముచేయు చింతగాని మీకుఁ గలుగకాదు. ప్రమాదవశమున నందొకవేళ మోఅజీముకాక స్త్రీలెవ్వరయిన నున్నచో వారు విలపించిన వెంటనే వారిం గన్నెత్తియైనం జూడక పల్లకిని వదలి రావలెను. మీ భటుల కిట్టి యానతుల నీయవలయును.

తానా—మహాప్రసాదము.

శివా—మీరింక నేగవచ్చును.

తానా—దేవా! నాకు సెలవు. మంత్రివర్యా! సెలవు. (నిష్క్రమి.)

మోరో—దేవా! ఇక యనంతరకృత్యము మాట?

శివా—ఇప్పుడు సింహగడ రక్షణమున నుదయసింహుఁడు గలఁడు. రాజపుత్ర సింహముగు నాతని కీడగువాడు మన నేతాజికావున వెంటనే యేడువందల మావళేలతో వెంటనే సింహగడమున కరుగవలెను.

మోహో—చిత్తము. కాని, రాజేంద్రా! ఇట్టి భేదోపాయమునకన్న యుపలంఘనీయమగు దండోపాయము నేల ప్రయత్నింపఁగూడదు.

శివా—సచివాగ్రణీ! అది యిప్పుడు పనికిరానిమాట!

గీ. రణమున న్మరాట రాజ్యాభివృద్ధికి
వరకె నెత్తుటేర్లు బారె మిగుల
నింక రక్తపాత మీక్షింపఁగాజాల
సంగరంబు నిపుడు సలుపనేల?

అదిగాక రణము లోకమారణ కారణముసుమా.

సీ. సామ్రాజ్యమును వృద్ధి సలుపమూలంబగు
వర్తకాదులకు నివారణంబు
పాడిపంటలనుఁ గల్పనము జేసెడు దివ్య
మార్గంబులకు నల... ...ంబు
పీనుగుపెంటల ప్రియమార...
...ంబు
బంధు...

రెండేండ్లనుండియు మనరాజ్యము యుద్ధములు లేక నిరపాయ స్థితియందున్నది. అట్టి మనకిప్పుడు రణములేల?

మోహో—చిత్తము. తమ యుద్దేశము గ్రాహ్యమైనది.

శివా—ఇక నేను ప్రమోదవనమునకరిగెదను. నేను రామసింహునితో జెప్పినట్లు నిర్ణయసమయమునకు సరిగా బహుమతులు చేరవలెను. అదిగాక మోఅజీం రసికుడనికదా వింటిమి. దౌలతాబాదునందు చక్కని వెలయాండ్రు గలరని వదంతి. మంచి తురకసానుల నిద్దరను గూడ ధనమిచ్చి లోబరచుకొని పంపుము. శాత్రవ జయమున కివికూడ సాధనము లేయని పెద్దలందురు.

మోహో—చిత్తము. నాకిక సెలవు.

శివా—మంచిది.

రోషనార—ప్రథమాంకము.

సంపూర్ణము.



రోషనార.



ద్వితీయాంకము.

(రాయగడమున - శివాజీ శయ్యాగారము.)

రోషనార—(విస్మయముతో దిక్కులు చూచి) ఇది రాయగడపు రాజాంతఃపురమువలెనున్నది. ఈ చిత్రపటముల వలన నీమందిర మెవ్వరిదో గ్రహించెదఁగాక! (శివాజీ పటమునుఁ జూచి) ఓహోహో! ఎన్నాళ్ళకు. ఎన్నాళ్ళకు. (రొమ్మునపై నదుముకొని) శివాజీప్రభూ! నిన్ను దర్శించి యెన్నినాళ్ళయినది! నేడు నీనిజరూపసాక్షాత్కారము కాకున్నను, ఛాయాదర్శనముననే సఫలీకృతమనోరథనైతిని. (పటము నూరక చూచుచు) ఓమహారాష్ట్రరాజ్యసంస్థాపకా! నేనెవ్వతెనో నీవెఱుంగుదువా! నేను రోషనారను సుమా! నీగర్భశత్రువగు నౌరంగజేబునకు సోదరిని సుమా! నీవు నన్నెన్నడునుఁ జూచియుండకున్నను నిన్ను నేను చూచితిని. ఐనను, తత్పరమరహస్యమును నీవెఱుంగవు. కొలది దినములకు పూర్వము నీవు నాసోదరుని దుస్తంత్రమెఱుంగమి ఢిల్లీకివచ్చి రాజసభయందు గంభీరసమున్నత సుందరాకారముతో నాసోదరుని యెదుట తత్పార్శ్వ గవాక్ష కవా సందులనుండి యేయబల, యేచంచాలాలోకన, యే సంక్షుభితచిత్త, నీపై నీసర్వాంగకములపై తన

లను, వాడితూపులను వోలెనింపెనో నీకేమైనఁ దెలియునా? కటకటా! ఆచూపుల వెంటనే నామానసకీరమును రెక్కలు విదల్చుకొనుచు వచ్చి నీపై వ్రాలలేదా! నాయకా! ఆ క్షణమునుండియు నీయుభాగ్యసుందరి తన హృదయానురాగ ప్రాబల్యమును నిర్భాగ్యప్రేమమును గుప్తముగ లోలోననే యణంచుకొనుటకై యనేకవిధముల యత్నించెనుసుమా! తదను రాగ మానస స్థైర్యసంకుల మహాసంగరమున మానసము ననురాగమే జయించెనుసుమా! నాభావప్రపంచమున కను రాగమధికారియై మానస భద్రపీఠము నారోహించెనుసుమా! నిజముగా నదిమొదలు నిన్ను స్మరించుచు దీర్ఘములగు నుష్ణ నిశ్వాసపరంపరలను వదలుచు నిద్దురపట్టక నిశాశతంబులను గడుపుటేకాని శరీరమునకు సుఖమెఱుంగ. కంటికి నిద్రనెఱుంగ. లోకమునందుండు పురుషుల యనేకవిధ సౌందర్యములను గడ్డిపఱకలనువలె తృణీకరించిన యీరోషనార నీ సౌందర్య ప్రభలచే జయింపఁబడినదిసుమా! మోహనాకారా! ఈమోహాభారమును దుర్బలమానస యగు నీరోషనార వహింపఁ జాలదుసుమా! అన్నిటికన్న బలవత్తరమైన నీవిశ్లేషమును స హింపఁజాలదుసుమా! (ముద్దిడుకొని) మనోహరా! ఇట్టి నా మృదుమధుర చుంబన మితరపఱకు మానవమాత్రులకు లభ్యము కానిదిసుమా! సుందరాకారా!

నీ...సంబైన నీమొదటిచూపుననె న
న్నడలించినపుడు నీకిడిన ముద్దు
...శరమున కేగి లొంగని నన్ను
గెలువగా మెచ్చి నీకిడిన ముద్దు

రమణీయ మన్మనో రాజ్యంబుఁ బాలించి
యలరు నీకొసఁగిన యట్టి ముద్దు
పటుమోహతాపంబు భరియింపలేక ని
న్నర్థించు మిష నిడినట్టి ముద్దు

తే. గీ. మానితంబైన నా వెలలేని ముద్దు
రాజవై యుండి చౌర్య సంగ్రహణమునను
గొని మరల నాకొసఁగ వేల కోమలాంగ!
పడతుల ధనంబు గొనుటేటి పౌరుషంబు?

(పాదధ్వని యగును)

(విని) ఏదో చప్పుడైనది. (పటమును యథాస్థానమున నుంచి) ఈవంకనుండియే వచ్చుచున్న దీ ధ్వని! (బాగుగఁ జూచి) అహా! మహాదృష్టముగదా—నాది! నా మోహనాంగుఁ డిటే వచ్చుచున్నాఁడు (5.) పల్లకి మోఅజీముదైన హేతువుచేత నందున్నది నేనని యెవ్వరు నెఱుంగరు. దీనింబట్టుటకును కారణ మదియే కావచ్చును. ఐనను ఈ రాజేంద్రు నుద్దేశము గ్రహింతము.

(పల్లకి లోనికి నిష్క్రమణము.)

శివా—నిజమే. పలుమార్లు మోఅజీమీ పల్లకిలోఁ దిరుగుట నేనును చూచియుంటిని. ఇప్పుడిందున్న వ్యక్తి యాతడే కావచ్చును. మాటాడించెదను. (దగ్గఱకు వచ్చి) పల్యంకికయందాసీనుఁడవయియున్న యోవ్యక్తీ! నేను మహారాష్ట్రరాజ్య నాయకుఁడను, ఛత్రపతి శివాజీని. రాజకీయములగు నవసర వ్యవహారములం గొన్నిటిని నీతో సంభాషింపఁ దలంచి, మఱొకవిధముగ నైనచో నీదర్శనముకాదని యూహించి యిట్లు దర్శించితిని. నా రాజ్య

ముసకును నాకును నాస్వజనములకును బలవద్విరోధివగు నీపై నాప్రజల కందఱకును కంఠపూర్ణమగు క్రోధముగలదు. అందుచే నీవెవ్వరిచేతఁ బడినను శతఖండములు గావించి యుందురు. అట్లుగాక నిన్ను మిగుల రహస్యముగ రక్షించి ఈమందిరమున నుంచుటచేత నేను నీతోడ మైత్రిని దప్ప శాత్రవముం గోరుటలేదని తెలిసికొనవచ్చును. నాహృదయాభిప్రాయమును గ్రహించి యిఁకనైన బయటకురమ్మా.

(రోషనార బయటికి వచ్చును.)

శివా—(నిర్విణ్ణుఁడగును.)

రోష—రాజా! అబలనగు నన్నుబట్టియును మఱొంకుచోట నుంచక శృంగార రసాశ్రయమగు మీయాశయనమందిరమున నుంచుట ధర్మపాలకులై మానినీ మానసంరక్షకులగు మీవంటి వారికిఁ దగునా?

శివా—(స్వగ) అకటా! మిగులప్రమాద మయ్యెఁగదా! (ప్రకా) మీరెవ్వరు?

రోష—రాజా! మే మాడువారమను సంగతి నెఱుంగవా?

శివా—అమ్మా! ఆసంగతి నేనెఱుంగుదును ఐనను—

రోష—ఐనను మఱియేమి? ఎఱిగియుండుటచేతనేనా మోఅజీమును మిషచేత నన్ను చెరఁబెట్టితిరి!

శివా—(స్వగ) ఓహో! ఇదికడు విషమసమస్యగానున్నదే. (ప్రకా) అదియట్లుండనిండు. మీపేరు వినవచ్చునా?

రోష—నాపేరా? నన్ను రోషనార యందురు.

శివా(ఆశ్చర్యముతో) ఓహో! ఏమిసుదినము! ఈమె రోషనార యా! అలంఘ్యరుఘాదుషాకు సహోదరి. అష్టాదశ విద్యలందసమాన పండితురాలు. సకలవిధ రాజకీయ తంత్రజ్ఞురాలు. సమరరంగ ధీవిశాల యగు రోషనారా యను నారీలలామము తమరేనా? తమ దర్శనమగుటచేత మాకీదినము సుదినము. అమ్మా! తమరు ఢిల్లీ వదలి యీ ప్రాంతములకు రాగారణమేమి?

రోష—ఘాదుషావారు రాజకీయ కార్యముల నిమిత్తమై నన్ను తమ కుమారుఁడగు మోఅజీమువద్దకుఁ బంపిరి.

శివా—ఓహో! అట్లయిన మాప్రమాదమును గ్రహించుకొంటిమి. మోఅజీము పల్లకిని తమ రెక్కి వచ్చుచుండగా మా భటులు మోసపోయి మోఅజీమే యని పట్టుకొనియుందురు. కాని మా భటులు మిమ్ము పట్టుకొనునపుడు మీకొకపనిచేసి యుంకవలసినది.

రోష—ఏమాపని?

శివా—నాభటులతో మీరొక్కమారు "నేనాడుదానను; విడిచి పుచ్చు" డని పలికినచో మీకును నాకునుఁ గూడ నీ శ్రమ గల్గియుండదు సరిగదా మాభటులు మిమ్ము సురక్షితముగ మోఅజీమువద్దకుఁ గాని, మీయిష్టమైన మరియొక చోటికి గాని చేర్చియుందురు. నాసేనలకు స్త్రీజనంబులకు హానిసేయరాదను భయంకర శాసనము మాచేతనొకేమారుగ నొసంగఁబడినది.

రోష—(తనలో) ఇతఁడు నన్ను మాతృభావమునఁ బిలుచుచున్నవాఁడు. కానిమ్ము. నా యంతరంగము నీతనికి వేరొకవిధముగా నెఱిఁగించెదను. (ప్రకా) రాజా! నేను నీసేనలకు నా యుదంతము నెఱిఁగింపకుండుటకు ఉద్దేశపూర్వకమగు హేతువు గలదు.

శివా—అట్టివిూ మహోద్దేశమును నేను వినఁదగునా?

రోష—వినఁగూడ కేమి? నీభటులు నాపల్లకిని బట్టుకొనునప్పుడు నేనంతయు గ్రహించియుంటిని. ఐనను నీనివాసముచే పూజ్యవంతమైన యీ రాజగడమును దర్శించిపోవు కుతూహలమే నన్నాసమయమున నోరు మెదల్పనీయలేదు.

శివా—మీరు షాదుషా చెలియలైన కారణమున మీకు రాజగడము ప్రబలశత్రుస్థానముగదా! అట్టి మాకోటపై మీకీ కృపగల్గుట పరమాశ్చర్యకరమే!

రోష—రాజా! నాకీ స్థలము శత్రుస్థానమగుటకుమారుగా మిత్రస్థానమని భావించుచున్నాను.

శివా—ఎందువలన?

రోష—నా ప్రాణ సమానవస్తువీ కోటయందుండుటచేత.

శివా—ఆవస్తువు తమకు లభ్యమైనదియేనా?

రోష—ఇంకను లభింపలేదు. ఇప్పుడు మీ కారణమున స్వీకరింపగలుగుదునని యూహించుచున్నాను.

శివా—ఆ వస్తువేదో నేనెఱుఁగఁదగునా?

రోష—[illegible] కేవస్తువు [illegible] స్థేయము.

శివా—సర్వజనులకై యధికారము కాబోలును.

రోష—అంతేనా? అది కానిచో!

శివ—ఆభరణములై యుండును.

రోష—రాజా! నీవు మహారాజకీయవేత్తవనుటకు సందేహము లేదు. ఐనను శృంగారరస ప్రధానములగు నిట్టి విషయములయందు మీకనుభవము మిక్కిలి తక్కువ. ఆదుదానికి, అందు నాబోటి నవలావణ్యవతియగు కన్యకు, వింటివా! రాజా! నీవంటి సుందర వీరరాజోత్తమునిని విశాలహృదయమే మిగుల ప్రియవస్తువు సుమా! (6.)

శివ—(స్వగ) ఔరా! ఎంతమాటాడినది! ఈ యమాయికురాలు ఈ యకల్మష ప్రేమమూర్తి నాయందు తనకు గల యనురాగము నిష్ఫలమని యెఱింగినపుడు మిగుల చింతించునుగదా! (ప్రకా) అమ్మా!

రోష—మరల నిట్టి కర్ణకఠోరవాక్యములను వింటిని. (ప్రకా) రాజా ఇదియేమి సంబోధనము!

శివ—హరహరా! అమ్మా యనుటయుచిత మపరాధమా! మరేమని పిలువవలయును.

రోష—ప్రియా యనియును, మనోహరిణీ యనియును బిలచి చిరమోహప్రతప్తమగు నా హృదయమును చల్లబఱపలేవా?

శివ—(చెవులు మూసికొని) పాపము శమించుగాక! దోషము హరించుగాక!

రోష(7.) ప్రాణప్రియా! ఇతరులు వీక్షింతురను శంకగల్గునెడల మన ప్రవర్తనము రహస్యమై యుండవచ్చును.

శివ—వెఱ్ఱిదాన! ఇది యేమియాలోచనము!

గీ. వరులెఱుఁగరాని గతి గోప్యవర్తనంబు
సలుపవచ్చునుగాని సాక్షాద్రమేశు
కనులుగప్పఁగ నరుల శక్యమగునమ్మ !
పాప ఫలమెల్ల ననుభవింపంగవలయు.

రోష—నీవు వచించునదియెల్లపరోక్షము. పరలోకచింత. రాజా! మన మిద్దఱమును ప్రకృతినిర్మాణమైయున్న పవిత్రప్రేమ భావమున లీనులమై యున్నారముగాని మఱొకవిధమైన ఘాతుక కృత్యమునుగాని హత్యాపరాధమునుగాని చేసి పాపంబునొడిగట్టుట లేదుగదా! మన పవిత్రానురాగము నీవు తలంచిన చందమునఁ బాపమగునయేని భగవంతుని సృష్టియంతయు నసంబద్ధము. ఈ స్త్రీ పురుష సృష్టియు ప్రణయసంకల్పమును అంతయు నత్యంత మృషాప్రకల్పనములు. కావున, కాముకులగు లోకులకు భీతినంద వలసినదే కాని, భగవంతునకు భీతినంద నేల?

శివా—తరుణీమణీ! సకలవిధ విద్యాబుద్ధులు గల సతీమతల్లులగు మిముఁబోటివారందఱు నిట్టి నవీన ప్రణయ సిద్ధాంతములఁ గావించినచో స్వపరస్త్రీవిభేద మీలోకమునం దిక నవసరమేమి? మానవసృష్టి యంతయు చతుష్పాత్తులకన్న నధోలోకమున నుండును (8.)

రోష—హృదయాధినాథా! నావలె లోకులందరు నొనర్చిరా లేదా యను చర్చ మనకనవసరము.

మ. ఇది యానందకరప్రమోద వనమౌ; నీపుష్ప కుంజంబులన్
వదయాంతఃకరణంబునన్ రతి మహాసామ్రాజ్ఞివై మానినీ

మదనా! యీసతి నేలుకొమ్ము కరుణన్ మన్నించి నీమ్రోల నే
నిదె జోహారులుసేతు వోర్చుకొనవ లేనీ సూన బాణాహతిన్

శివా—కాంతాశిరోరత్నమా! నాకు మిగుల విచారమగుచున్నది. మోఅజీముగా భ్రాంతిపడిన నేను మిమ్ముఁ జూచినవెంటనే నా పొరపాటు నెఱింగి వెడలిపోయి యుండవలసినది! అట్లు వెడలి పోవకుండుటచేతనే మీరిట్లు తప్పుఁ దలంచితిరి. ఇప్పుడు తుది మాట చెప్పెదను వినుఁడు. నాకిరువురు ధర్మపత్నులు గలరు. గృహస్థధర్మము నందున్నవాఁడను. నాయంతవారగు కుమారు లిరువురు గలరు. నేను హిందూధర్మ రక్షణమునందును, పర కాంతాశీల భంగకారకులగు దురాత్ముల శిక్షణమునందును, గోబ్రాహ్మణ హితాచరణమునందును మిగుల నాసక్తిగల్గి వర్తించువాఁడను. శుద్ధశ్రోత్రియుఁడను. ఇట్టి నాపై మీరు మోహభ్రాంతి నిడుకొనుట నిష్ఫలము, మిగుల పొరపాటు.

రోష—(9) ఆహా! ఎన్నిచెప్పిన నీపాటమానకుంటివే!

చ. అలుకవహించినావా! ప్రియుఁడా! భవదీయ విరోధినంచు నా
చెలిమిఁ దలంపఁబోవా! నృపశేఖర! మంజుసుధాప్రపూర్ణమౌ
పలుకు వినంగరావా! పరవంచిత యీసతియంచు నాత్మ నా
కులత బెనంగెదో! సతియె కోరిన నింతటి పేలవంబొకో.

శివా—రోషనారా నారీమణీ! ఉభయమనోబాధకమైన యీ నిష్ఠుర పావప్రసంగముతోఁ బనియేమి? ఇది మనకు సుఖోపాదకమగు సంబంధముగాదు. మీరు నాయందింతటినుండియు సోదరభావముం దప్ప యన్యభావము నిడుకొనవలదు. ఢిల్లీపాదుషాకు సహోదరివి. అనన్యసామాన్య సౌందర్యనారాశివి. అనితరలభ్య

విద్యావిశారదవు. ఇట్టి నీవంటి సకలలక్షణ లక్షితాంగ విజ్ఞాన శీల సుశీల మీకులంబునందలి సమున్నత గుణభూషణు నెవ్వాని నైన జేపట్టుట సమంజసము. నన్ను మతాంతరుడను మీ సహోదరునకు పరోధిని. నన్ను వరించుట మీయాత్మ గౌరవమునకు లోపము గదా! బాగుగ నాలోచింపుము. మీరంగీకరింతురేని మీమేనల్లుడగు మోలపిమునకడకు పంపెదను.

రోష—మోహనాంగా! నీవేమనుచుంటివో నేనువినలేను. కాని అవల గవాక్షమునుండి చూడుము. ప్రకృతి యెంతటి లావణ్యమయమై ప్రణయజనకమై యున్నదో!

ఉ. ఆదెసఁ గన్నువిచ్చి కనుమా! ప్రియుఁడా! ప్రణయాంచితంబులై యాదరణీయమైన విమలాద్భుత మోహన భాషణంబునన్
మోదముమీర పక్షియుగము౦ దమలో నదియో వచించుకొం
చీచరి రమ్యమంచు వచియించెను పోలికఁ బిల్చెచూడుమా!
మన మటులరిగి యాకోకిల పాటలు వినివత్తమా!

శివా—నాకిది కోకిలల పాటలు వినుటకు సరియైన వినోద సమయమా!

గీ. దుష్టులు కోటిగల్గించు కష్టవితతి
మదిసహింపక భారతమాత సేయు
శోకరవములు నాచెవిఁ దాకుచుండ
శాంత పికఘోషములకు విశ్రాంతిగలదె?

రోష—మానినీమదన! అయ్యో! నీకింత కాఠిన్యములేగునా! మంజుల మనోహరంబగు నీరూపలావణ్యములకీ కర్కశకఠిన మానసం బేల కలిగె?

గీ. పూరుషమనః కవాట విచారించకుండ
నలరు బెంబ్రియముంగల్గి శ్రీతాశువదన
కోరిపైబడ్డ నీనిర్విచారబుద్ధి
చలనమందదు ; తరువో ? పాషాణమొకో !

శివా—తల్లీ! నాహృదయము పాషాణసన్నిభమను సంగతి మీరెరిం గితిరి. కనుక ఇకనైన నాసజ్జనుండి యీహృదయమును మరల్చు కొనుఁడు.

రోష—హృదయేశా ! ఇవి నీహృదయపూర్వక భాషణములేనా ?

శివా—సందేహమేమి ?

రోష—అట్లయిన నామాట నిరాకరింతువా !

శివా—ఏమిచేయుదును విధిలేదు.

రోష—కటకటా ! ఎంతపాషాణ హృదయుఁడవు రాజా ! ఇంతకఠిన మానసము నీకు తగదుసుమా ! ఇంతటి కంఠశోషకు పాలయిన నింకను నన్ను దయఁజూడవా ! ఈయబల తన జీవనసౌందర్యములను మనఃపూర్ణముగ నీసుందర మృదుచరణ సరోజ సాన్నిధ్యమున నర్పింపనున్నది. గృహస్థుఁడనని సతులుగలవాడనని సంకోచించెదవా ? వలదు నీకా సందియ మావంతయును వలదు. నీసేవా భాగ్యముతోపాటు నీకు సేవచేయువారందఱకును సేవలు చేయుదానను. మతవిదూరనని మదిని గొంకెదవా! మతము మనుగడకొఱకుగాని మనస్సు కొఱకుగాదు వింటివా ! మతము మనచే నిర్మింప బడినది. మనస్సు పరమేశ్వర పరికల్పితము. ఇవిరెండును అన్యోన్య విరోధ విషయములు. నన్ను నిరాకరింపకుము. చిరకాలహృదయ గుప్తంబగు కామాగ్నిజ్వాలలు రాజ

రప్పల్కొని చెలరేగి మండుచు భరింపరాని వేధనం గలిగించు చున్నవి. ఇన్ని దినంబులును ఏనాటికైన శ్రీశివాజీ ప్రభుప్రదర్శనము లభింపక పోవునా యను దురాశచే తుదకేలివచింపం బడితిని. నిన్నే దైవమనుకొంటిని. నిన్నే నాయనుగడయును కొంటిని. నీవే నాజీవనమనుకొంటిని. నాథా! భారమైన నాహృదయమర్మమును విప్పిచెప్పుటకు దినములు మాసములు సంవత్సరములును చాలవు. నాడు నాసోదర మందిరమున నీవు బంధీకృతుండవైన దివసంబున నీపై బ్రసారితమైన నాపథిమ వీక్షణమే నాయీదుర్భర విచారమునకు గారణంబగునని తలంపనైతిని సుమా! ఆక్షణము మొదలుకొని నీపద్మవిశాల నేత్రములును నీసుస్నిగ్ధఫాలభాగమును దరహాసప్రఫుల్లవదనాంభోజమును నీరురాలోక సౌందర్యమును నీదివ్యమోహనరూప సౌభాగ్యమును కటకటా నేటిదనుక నాకన్నులకుం గట్టుచునేయున్నవి. ఏయూశాలవ ప్రాబల్యమున నేనింతదనుక ప్రాణముల నీతనువున దాచితినో తదాశాబీజముం బెఱికివేసెదవా! నాథా! నీకింతపట్టుదల యేల? ప్రాణాపాయ స్థితియందున్న సుకుమారిప నీయందే తన ప్రాణములను దాచుకొనిన నిర్మలహృదయను మఱణింప వీక్షించుట నీకుహితమా! ఇది విశాలధర్మములకు సమ్మతమా! నిరాశాహతిచే తటతట గొట్టుకొను నాహృదయమును నీహృదయముతో నణచిపట్టి నన్ను దుఃఖసాగరమున మున్కలు వేయకుండ రక్షింపవా!

శివా—(10.) ఈప్రసంగము విన విన నామదికిదుర్భరమై తోచుచున్నది. కావున నేనిటనుండి కదలిచనుటయే సర్వోత్తమము

(ప్రకా) రోషనారా! నాకీస్థలము నరకసాదృశమైయున్నది. కావున నేనరిగెదను.

రోష—(నిరాశతో) అరిగెదవా! రాజా! నన్నేమిచేసి యరిగెదవు.

శివా—పరమేశ్వరుఁడు మీ చక్కని చిత్తశుద్ధి నొసఁగి రక్షించునుగాక!

రోష—హా! హతాశను గతాశను (మూర్ఛిల్లును)


శివా—ఈసతి పరితాపభరంబున మిగుల మూర్ఛ మునిఁగినది. శైత్యోపచారములొనర్ప బరిజనుల నంపెదఁగాక! (నిష్క్రమించును.)

రోష—(లేచి అటునిటు జూచి) ఏడీ నామానినీమదనుఁడు! ఎక్కడ నాప్రాణసదృశుఁడు! ఏమయ్యె నాముఖజితచంద్రుఁడు. నన్ను నడిసముద్రమునఁ బడద్రోసి చనియెనా? ఎందు వెదకుదును? ఎందేగుదును. (12.)


(నిష్క్రమించును.)

రోషనార—ద్వితీయాంకము.

సంపూర్ణము.



రోషనార.



తృతీయాంకము.

(శివాజీ యుద్యానవనము.)

(రోషనార ఒంటరిగ ప్రవేశము.)

రోష—(దిక్కులు వెదకి) ఎక్కడికేగెను. ఇటకును రాలేదే?

గీ. కటకటా డెందమును శిలగా నొనరి

([illegible]) ఓరీ! నీ వెవ్వఁడవు?

రామో—[illegible]ధావకుఁడను బిరుద నెఱిఁగించెదను. కాని పలదీ నీ కిదేమి వెఱ్ఱి? కాలముగడచిన కొలఁదికి కాల్జాఁచిన శివాజియా నీకు బిడ్డఁడు! అది గాక ద్రోహాత్ముఁడగు శివాజివలన నా నీకు సత్ఫలము గల్గుట!

రోష—ఓరీ! నా చిత్తము నాది. నాకు నీతులు చెప్ప నీ వెవ్వఁడవు పొమ్ము.

రామో—మంజుభాషిణీ! నీ మనోగతమును నే నెఱుంగుదును. శయ్యాంతరమున నీవు శివాజీతో సంభాషించినదెల్ల నే నెఱుం

గుచను. నే హంతనినేనానిని. నాపేరు రామోజీయందురు. వింటివా!

ఆ. కమలనయన నిన్నుఁ గాంచిన దాదిగా
పుష్పశరుఁడు విరులఁ బొడువసాగె
ముదిమిచేతను మిగుల మోటౌ శివాజిని
వలచి చెడెదవేల పద్మగంధి.

నావంటి సుందరుని జవ్వనునిఁ జేపట్టరాదా?

రోష—ఓరీ! తులువా తారతమ్యం మెఱుంగలేకుంటివి! త్రాగి యున్నావా?

రామో—నిజమే. సఖీమణీ నీ వన్నమాటయే నిజము. ఏమనిన,

మ. తరుణీ! నీ ముఖసుందరంబనెడు, మద్యంబంతయుం గ్రోలి, దు
ర్భర కామానల తప్తదేహమును సారంబైన నీ మంజులా
ధర దివ్యామృతసార పానమున శాంతింబంద జేయుంగ, నేఁ
బరమ ప్రీతి భవత్కృపా మహిమమున్ వాంఛించి యేతెంచితిన్.

రోష—ఓరీ మధుపాయీ! నీ ప్రసంగ మంతకంత కధికమగు చున్నదే! నీ విచ్చటనుండి కదలి చనెదవా! శ్రీ శివాజీ కృపాణము నీకు బుద్ధిచెప్ప వలసిన దగునా?

రామో—ఓసీ! హంతకారీ! శివాజీ కృపాణయా నాకు బుద్ధి చెప్ప గల్గునది. వెఱపించుచుంటివా!

మ. మగువా! నన్ను గృపాణధారసికి సన్మార్గంబునం ద్రిప్ప నీ
మగడా? యల్ల శివాజి! హంతకుఁడు దుర్మార్గుండునౌ నాతఁడే
మగవాడా!.........(మీఁదికరుగును.)

రోష—(తటాలున కటారిలాగి)

మగవాడవేని యువతీ మార్గంబు బోనాడి నీ
దు గతింగాచుకొనంగ సిద్ధపడుమో దుశ్చేష్టిత స్వాంతుఁడా!

రామో—(భీతుఁడగుచు.) రోష-ఓ పురుషాకృతినున్న నపుంసకుఁడా! ఈ రావేమి? నీవంటి తుచ్ఛు లాశింప భోగకాంత ననుకొంటివా! వీరవనితను సుమా! (11.)

(శివాజీ ప్రవేశము.)

శివా—ఈ కలకలం బేమి? ఈ నీచుఁ డిందు రాగతం బేమి?

రామో—(స్వగ) చచ్చితిని ఈశ్వరా! ఇప్పుడేమి దారి?

రోష—నేను నీకై వెదకుచు నీ యుపవనంబుం బ్రవేశించితిని అంతట వీడెవ్వఁడో నన్ను గని కామోద్రేకమున బైపైబడ నుంకింప కటారి దీసి బెదరించితిని. ఇదే విశేషము.

శివ—ఓరీ! రామోజీ! నీచవర్తనా! మహారాష్ట్రకుల గౌరవ ధ్వంసము గావింప జనించితివి గదరా! తులువా! ఢిల్లీశ్వరుని సోదరియై నీకును నాకును సమస్త ప్రజలకును మాతృసమాను రాలై మాననీయురాలైన రోషనారాను కన్నెత్తి చూచుటకైన నీ వర్హుడవా! ఓరి కృతఘ్నుఁడా! టక్కులేని నిన్నుఁ జేరఁ దీసి దివ్యోన్నత పదవుల నిచ్చి నాయంత వానిం జేయగా నా రక్షణమునయున్న కాంతామణిని బలాత్కరింప సాహసించితివా! నీ కెంత కన్నులు కపాలమున కెక్కెను! విశ్వాస హీన! నిన్నుఁ జంపి నా కులము నాకులముగాకుండ రక్షించు కొనెదను చూడుము. జయ్ భవానీ మాతా (చంపబోవును.)

రోష—(ఆటంకపరచి) రాజా! ఈ పశువును ఈ యాదువానికన్న హీనుడగు వందను చంపిన మీకేమి గౌరవము గల్గును. చంపదలచియున్న నేను చాలనా? మీదనుక రావలెనా?

శివా—(శాంతించి) ఓరీ రామోజీ! నీవు ద్రోహము చేయదలంచిన కృపామతియగు రోషనారకతంబున నేబ్రదికితివి. ఇక హెచ్చరిక. నీవు మూడునాళ్లలో నారాష్ట్రమును విడి యేపరభూముల కైన నరుగవేని శిరచ్ఛేదనము తప్పదు. హెచ్చరిక.

రామో—(సిగ్గుపడి నిష్క్రమించును.)

శివా—తరుణీమణీ! మీధైర్యమునకుఁ గడుమెచ్చితి.

రోష—మెచ్చితివా! మెచ్చి నన్ను కరుణింతువా!

శివా—తిరిగి మొదటికి వచ్చితిరా! నేనిచ్చిన ప్రత్యుత్తరము లింతలో మరచితిరా!

రోష—నాథా! ఇంకను నీకు పెడదారియేనా? నేను నీరాణినైనచో రాగల లాభంబు లాలోచింపవైతివిగదా! ఔరంగజేబు మొగల్ సామ్రాజ్యాధీశ్వరుడను పేరేకాని, కడమ రాజ్యతంత్రములన్నియును నాకు కరగతంబులే. నాసోదరుఁడు నాగీచినగీటు దాటువాఁడుగాఁడు. కావున నామాట వినుఁడు.

సీ. యౌవన సామ్రాజ్యంబు నవలీల గ్రహియించి
నీకరంబులలోన నిలుపుదాన
శాసించి బొమముడి వేసినమాత్రాన
నృపుల నీసన్నిధి నిలుపుదాన
ఘనప్రేమరస తరంగముల లాలించి, నా
కుంతలచ్ఛాయను గూర్చుదాన

దక్షిణాపథము నంతటిని నీచేత, న
శేయంబుగా నేలఁ జేయుదాన

తే. గీ. చెలిమి నీకనువర్తినై మెలఁగుదాన
కులసతివిధాన సుఖములు గూర్చుదాన
ప్రాణనాయక ! యిఁక శాత్రవంబుమాని,
యింక పాలింపవే మ్రొక్కులిడుదాన. (మ్రొక్కును.)

శివా—(వెనుకఁదగ్గును.)

రోష—(యథాప్రకారముగ నుండును.)

శివా—(స్వగ) ఇప్పుడిఁక నాకేది కర్తవ్యము ! ఏదిమార్గము ! నిష్కళంకమై నిర్వ్యాజమై యొప్పు నగాధమగు ననురాగ సముద్రమున మగ్నయై యీసతీమణి తలమున్కలగుచున్నది. నాపైగల మోహమున, నీకాంత, తనయనురాగ మహాభూతమునకు మహాధీరస్వాంతయై తన పంచప్రాణములను సకల మహాస్మదీయ సామ్రాజ్యమును సయితము బలియీయ నుద్యోగించుచున్నది. నన్ను నిరుపమానమైన మోహోన్మత్తతచే దన బాహుపంజరమున నిడుకొని లాలింపఁ దలంచుచున్నది. ఇన్ని మాటలెందులకు. యీశివాజీ హృదయమున నభిమానమున కేమాత్ర మీ సమయమున చోటులేకున్నను, భరతవర్షమున కంతటికీనాడే స్వరాజ్యము సమకూరియుండును. చిరకాలము నుండియు నేనొనరించుచున్న ప్రయత్నములెల్ల సఫలీకృతము లగునుగదా !...కాని, అట్టిదుష్కాలమీ మహారాష్ట్ర రాజ్యమునకుఁ గలుగకుండునుగాక ! ఇంతవరకుఁ గళంకితముగాకున్న

నాప్రేమధనము నీతుచ్ఛమైన మొగలుసామ్రాజ్యము కొఱకై అడుదానిమూలమున విక్రయింతునా! ఛీ! ఇది మిగుల నైచ్యము. మిగుల హీనాతిహీనము. ఒక్క భరత సామ్రాజ్యస్వరాజ్యమేకాదు. నవఖండ స్వారాజ్యాభిషేకమునైన నిట్టి తుచ్ఛమార్గమున నభిలషింతునా? ఆత్మశక్తిచే విజయుండనైన ధన్యుఁడను. కాక గతింతునా నన్నుమీరినవారు ముప్పదిమూఁడు కోట్ల హైందవులు లేరా? వారలే జయలాభము నందుదురు గాక! ఇట్టి దురాలోచనము నాకనర్హము. అధార్మికము. దుర్మోహమా! నన్ను వెంటాడింపకుము. మోహమా! నన్ను కలఁతబరుపకుము. మహావీరాధివీరాలంకృతమై పూజ్యవంతమైన మాభరతమాత నేనీ నైచ్యకార్యము నొనరింపకున్న నగతికయగునా? నా యీ దుశ్చేష్టచే నఖిలభారతీయుల కన్నీరు గారదురపిల్లఁజేయును. తల్లీ! భవానీ! నన్నుధర్మమునుండి రక్షింపుము. రక్షింపుము.

రోష—(తటాలున శివాజికడ్డముగానరిగి) ఛీ! మగతనములేనివాఁడా పోవనుంటివా! నా ప్రార్థనములెల్ల నిరాకరింపబడినటులేనా? పాదములపైఁబడి వేడుకొనినను, నీకుగానిచందమున నూరకుంటివా! నేనుఁజూపిన యాశలెల్ల నెడచెవినిఁబెట్టి నావలన నీకుఁ గలుగఁగల యమితలాభమునైన గురుతింపక నన్ను తృణప్రాయముగఁ బరిగణించి నాయూహాలను భగ్నముగావించితివా! కటకట ఎంత నైరాశ్యము! ఎంతయాశాభంగము! ఈగాయములులేసి కత్తిపోట్లుచే నాహృదయమునిట్లు రక్తమయముగావింప బాడియా! ఇఁక నాకీధరణిపై నేమియునులేదా? లేదా? సౌఖ్యమా! మనకిక నేటితో ఋణముదీరిపోయినది.

ప్రాణయమా! నన్ను వదలిపొమ్ము. మానసమా! కార్యమునం దాల్పుము. శోకమా! నీకును నాకును నింకమీఁదట పరమ బాంధవ్యము. ద్వేషమా! నామానసపీఠమున నీకింక సమున్న తస్థానము నొసంగితిని రమ్ము. నాయందుండు రమ్ము. రాజా! ఓ శివాజీమహారాజా! నీయభిమానమును నీయందే భద్రముగ నుండనిమ్ము. నాద్వేషప్రాబల్యము నిదే నీయభిమాన మాన సమునకుఁ బ్రతిస్పర్థిగా నంపుచున్నాను. ఆమదాని దానమును నీవు పరిగ్రహింప నక్కఱలేదు. కాని యీమదాని ప్రతీకార మును సహింపుము. సహింప సంసిద్ధుఁడవు గమ్ము. ఛీ! ఛీ! హేయాకృతి ఓకన్నులారా! మీకేమైన చాంచల్యము గలి గెనా! ఇంతకాలము నేశివాజీ నవనవాంగకములు మీకభినవ కందర్ప సుందరములై తోఁచెనో అవియే నేఁడు మీకు మిగుల నసహ్యములై కనఁబడుటలేదా? కానిమ్ము. ఓరాజా! అబల ప్రార్థనము నాదరింపని కఠినపాషాణ హృదయా! చూడు మింక రోషనార ప్రతాపమును ఏనాపరాక్రమ ప్రాచుర్యము చేత మొగల్ సామ్రాజ్యమును నీకరగతము గావింప నెంచితినో యీపరాక్రమముచేతనే నిన్నును నీకుటుంబమును నీ సర్వస్వ మును వినాశనమొనరింప దృఢప్రతిజ్ఞాబద్ధనైయుంటిని. నాద్వే షాగ్నులు నీపరాభవముతోఁ గాని చల్లారవు. వినుము. వట్టి మాట యనుకొనకు. ఇది నాప్రతిజ్ఞసుమా. కల్లమాటలుకావు. ఇందులకెల్లా సాక్షియగుగాక! నేను పోవుచున్నాను.

శివా—అమ్మా! ఒక్కగడియ శాంతింపుఁడు. పల్లకి సిద్ధముగను.


రోష — అరగడియ శాంతింపను. మోహజీనొద్దకొంటరినై పోయెదను.


అల్లాదీన్.

శివా — (ఆశ్చర్యపడును.)

(తెర వ్రాలును.)

రోషనార—తృతీయాంకము.
సంపూర్ణము.





రోషనార.

చతుర్థాంకము.

(ఒక అడవి మార్గమున)

(రజాక్, దావూద్ అనునిద్దఱు తురకలు ప్ర॥)

రజా—(12.) (సారా తాగుచు) హాగే! భాయీ ధావూద్! భూమి తిర్గుతాదీ సూరజ్ హాకాషం! తిర్గుతాలేమ హానీ సద్మా కున్నా మొక్కల్ సెప్తాయాలేమా యార్ హద్దద్దో పైనా ఖిందా హంతా దేఖో హాకాషం భూమీ సూరజ్ చందర్ సెట్టుల్ పుట్టల్ హాన్నీ గిర్గిరా గిర్గిరా తిర్గూతాయ్. నీకూ హాగ్పడిందీ లేదూ.

దావూ—రే! బద్మాష్! ధామూహంతా తాగీ తాగీ వాళ్లూ మర్సీ నీకీ హాలాగా వాగ్తావుండావ్! మాకీ కూడా కొంచెం పీపా మే మిగ్లీవుండావీ లేమరా హంకూ థోడా దేవ్. (కొంచెము తాగి) ఖూబ్‌రేవా! పీనేసే కైసా మజామిలాకే రజాక్ హాదీ తెల్గోడీ ఖిరాతీ దారూ ఖాహాలా తాగేదాన్కి పైనా లాగే దా.. ధాగీ వాగేవాన్కి తెల్గోడ్కి చాలామణీ హై పీగాని ము.. తాఖత్ నహీహైరే! భరాభర్ తెల్గోడి ఎరాని ఖుండా మన హిందూదేశం మీద హ.. ఎ.. యొ.. తప్పూ

మాకీ ఖిలాతీ ధారూమే ఘుసల్ సేయుచు ఒం ఖుసు (గుంత తాగును.)

రజా—అచ్ఛారే బచ్చా! థోడామైభీపివుంగా దేదేవ్. (పుచ్చుకొని) హంగ్రేజీ వోడీశక్తీసామర్థ్యం నీకీ కైసామాలుం హుయ్యందీరే! దావూద్.

దావూ—హారే భాయ్! మైక్యాకహుం బరాబర్ సునో పివాజీ కాములుక్ మే సూరత్ కా నామ్ సే ఖుబ్ సూరత్ నగర్ ఏక్ టోహై హాక్షా పరంగీ బుడ్డాకేచ్ అంగ్రేజ్ లోక్ సబ్ ఆకర్ గిడ్డంగీభాత్ బనాకర్ హిప్పూ హిప్పూ బ్యాపార్ నడిపిస్తా వుండార్ హిప్పట్కీ వోఖా భర్సాత్‌కా, హాగాడీ; మైం ఏక్ బుడ్డగీజ్ ఖాడా నౌకర్ పనిలో వుండేతిప్పూ యేఖుహూమిాష్ సాబ్ జేఖ్ లియూ.

రజా—(వినుచు తాగుచుండును.)

దావూ—హారే! భద్మాష్! హాథా బుడ్డీ హాకర్ పేచి ధసూ్క ధినూ్క లేకుండా వుంటావ్! వోథోడా హాంకూదేవ్!

(లాగుకొని తాగును.)

(పాట.)

రజా—పైసా బాత్ బోలో మత్ పాపం మిల్తా
భార్యా బాత్ బోలో మత్ భారం హోజాతా
ధారూకా బాత్ బోలో తఖ్రార్ నహీ
ధారూవొట్టి వుండేతో తగ్గాం హోజాగా.

దావూ—సచ్చిబాత్ రే రజాక్ నీకే తెలంగీ హిందూస్తాన్ మిలాకే భలే కపితం బోల్తావ్ నీకీ యెఖ్డా నేర్పి వుండావ్!

రజా—హరేయార్ ! మేం ధెలంగీమే కూడా కవీశం సెప్తాంరా !

దావూ—హేదీ హేదీ ఖాంచెం ధెలంగీమే కవిథం సెప్పూ యీటాం భాయ్.

రజా—(రాగము తీయుచు) అప్పనా తనామనా...(పాడుచూ ఎగిరి గంతులు వేయును.)

దావూ—క్యారే ! భద్మాష్ మేం థాగీ యిడ్సిపెట్టినంతా థారూ లేదూ సికీ తాగిందీ ఎగ్రి గంతుల్ యేస్తావ్ యెధ్మా సికీ హావ్వల్ రఖం థారూ హసలే సరిపడదూలాగా తోస్తాదీ మాకీ.

రజా—అరే ! ఘూరా పాడేతపుడూ ఘుంగీకొద్దూలూలాగా భోగం అమ్మోర్లూ హెగుర్తారూ లేదు. హాలాగా తోడా థోడా మేం కూడా హెగ్రి షూపించీనాం. హే హే హే హే (వెకలినవ్వు నవ్వును.)

దావూ—హరే! యార్! నాకీ థోడా హైనా మిగ్లేదిలేకుండా హంతా తాగీ తాగీ ధూంలీపోతా వుండావ్ హుషార్ ఖబర్ దార్.

రజా—దావూద్ భాయ్ మేం యేక్ తఫా ఖబర్ దార్ తోటీ ఖాల్ కియాథా.

దావూ—ఖబర్ దార్ కోన్ హైరే ?

రజా—ఖబర్ దార్ జమాదార్ సజాదార్ మజాదార్ అవ్వల్ దార్ తహసీల్ దార్ తానేదార్ యీటా హంతా భాయీ భాయీ కావాలా రా.

దావూ—హరే ! హరే ! తాగీ తాగీ సాలాసాలా ఫేల్తావుండావ్

హారేయార్ గుండూలేదూ మందూలేదూ హంతూ బంధూల్ బనాదియారే ధావూద్.

(పాట.)

పేలూకా మానీ తల్లో పేల్
తలాకా మానీశిలా
శిలా కామానీశంబూ
శంబూకా మానీసిరా.

హాహాహాహా హాహా హాహాహాహాహా హాహాహా (పడిపోవును.)

రజా—ఈ యెధ్వాభొద్యూ పీకే పీకే ఫాటా పాడీ పాడీ హాటా హాడీ హాడీ హాకీ్రమే జమీన్ పర్ గిర్ గయా ఔర్ హీక్డాఖడ్ నేనే హింక్మత్ నహీ థోడా పానీమే ఖష్దాముంచీ యాడీశర్ పర్ డాల్కే ఖోట్వాలా! నైతో ముష్కల్ హోజాయెగా (నిష్క్రమించి తడిగుడ్డ తెచ్చి తలపై కొట్టుచు) రే! భాయీ దావూద్ ఉఠోరే ఉఠో జల్దీ మైరజాక్ హాలం దేఖో.

దావూ—(లేచుచు) జరా్రి ఠైరో ఖాయ్ ఉత్తాహూం.

రజా—ఫద్ మంది నడ్సే రస్తామే ఐసాసో నేసే అచ్ఛానై భాల్ డేరీ హూవా జానా ఉఠో.

దావూ—అరే కొంచెంమేపూలో గొప్పనిద్ర పట్టిందిరా.

రజా—(దూరమునఁ జూచి) హారే! దావూద్ ఉస్తరఫ్ సీడాదేఖో. పెట్టుల్ ఘట్టుల్ నడ్మే తూలీ తూలీ వస్తావుందీ షైతాన్‌లాగా ఉంది.

దావూ—అరేభాయ్ ఇది తూల్తాఉంది. ధారూతాగిందీ లాగావుందీ షైతాన్లుఖూడా ధారూ తాగ్తాయిరా?

రజా—హారే! షయితాన్ నహీం భాయ్. అద్మీలా గావుందీ.

దాపూ—అద్మీ ఖుదా నహీం. హౌడకీలా గావుందీ దేఖో.

రజా—అరే ఇసీ ఫరీకామూఫిర్ హాందంతో జిగ్ జిగ్ మెరుస్తావుందీ భాయ్!

దాపూ—హారే నీనిషేరమిమ్యాద నగల్ గిగల్ ఉంటాయ్. మాకీ తోస్తుందీ. దీన్కీ రస్తామే పకడ్కర్ లూటీకర్ లేవుంగా యిలాగా రా. దౌలత్ హైతో దారూమిలేగా.

(చాటున ఉందురు.)

రోష—(ఆయాసమున పడి.)

సీ. అకట! యీ చెవిగాడ్పు లా చెవి వీచుచు
మించి స్వేదమునుఁ గ్రక్కించుచుండె
ఎండమావులఁ గాంచి యెంతయు నాశించు
మృగసంతతిని పర్వులెత్తఁ జేసె
వృక్షాగ్రములయందు పక్షిసంతానంబు
దండితృష్ణను నోళ్ళు లెండ నార్చె
అమితభయంకరంబైన దావానలం
బెటుజూచినను వనులెల్లఁ గాల్చె

తే. గీ. బాటసారులు దాహపరితాపమునను
చెట్లనీడల విశ్రాంతిఁ జెందుచుండి
రకటకట! లోకమెల్ల సూర్యాతపమున
కడలికంపించి వడచేత బడలసాగె.

తొందరపడి క్రోధతీవ్రమున మిగుల నజ్ఞానకార్యం బాచరించితినిగదా! ఒక్కగడియ తాళుము. పల్లకి సిద్ధముచేయింతునని, శివాజీ పలికెనుగదా! అట్లువచ్చిన నాకింతశ్రమ గల్గియుండదుగదా! ఇంకను మూఁడుదినంబులకుఁ గాని నేనౌరంగబాదు చేరఁజాలనుగదా! ఈ గ్రీష్మాతపము దుర్భరలీల నాప్రాణములు తీయుచున్నది. అదిగాక ఈ యరణ్యము నిర్జనంబై యున్నది; కొంతతడవు వృక్షచ్ఛాయల నెందైన నిలచి శ్రమాపహారముఁ గావింపఁ గొందును. (కూరుచుండి) అక్కటా! నాధైర్యమున సర్ధాంశము రూపుమాసినదిగదా!

చ. కటకట! నామహత్తరజగన్నుత రూపశతఘ్నియందు మ
త్పటు సువిలాస గోళముల బారులుపెట్టి శివాజిమానసో
ద్భటపటుకుడ్యభాగములు బ్రద్దలుసేయఁగ నెంతగాల్చినన్
పొడవడగంగభిన్నమయి పోవ దజేయ బల ప్రసిద్ధమై.

అకటా! బహుకాలమునుండియు నే మహాత్ముని గాంక్షించి వలచి నా ప్రాణధనములను పాదాంచలమున సమర్పించితినో యా నిరుపమాన సుందరాకారుని అయజేయ బాహుబల సమన్వితుని మఱువఁగలనా! మరచి యీ ప్రాణముల నీ శరీరమున నిలుపఁగలనా......ఛీ! ఛీ! చంచల మానసమా! మరల నేమి తలంచుచుంటివి! నే నెంత బేలనైతిని? మన్మానస విభేద కుఠారుని, మన్మానసద్వేషపరికల్పనాకారుని, మదీయసుఖచింతావిదారుని, నాభూదారు నిఁక వలఁతునా! వానిం గొలతునా? వానియెడ బ్రీతిఁ దలఁతునా!... ఓ శివాజీ పాతకా! ఈ దోషనార చేసిన ప్రతిజ్ఞను విస్మరించునను కొంటివా! కాక యీ ఘోర కాంతార మధ్యమునఁ బడి క్రూర మృగార్భాటముల పాలయి మరణింతుననుకొంటివా! మరణించినను నిన్ను

కడతేగనకొంటివా ! నిన్ను వలచి నీ ప్రీతిప్రేమం గోరిన నన్ను కాంతారముల పాలు గావించి యింట సుఖలీల దారా కర యుగళ సమాశ్లేషమున జిక్కియుంటివి కాఁబోలును ! నా శుష్కాధర భాగములీ వ్రాంతపమున సింత శుభ్రజల పానమునకైన నోచుకొనక తల్లడిల్లుచుండ నీవు స్వదారానురక్తుఁడవై త స్మధురతరాధరామృత రసపానమున జొక్కియుంటివి కాఁబోలును. నే నీ యెడవియందు జీవితాశ వదలి దుఃఖబిందువులు కనుల రాల్చుచుండ నీవు మహామోదమున నానంద బాష్పములను రాల్చుచుంటివా ! హా ! హా ! నా గర్భగోళము తగులఁబడుచున్నది. నా తల వేయి చెక్కలగుచున్నది. నా హృదయమున నసంఖ్యాకములగు శతఘ్నులు పేలుచున్నవి. భరింపజాల దుస్తరము. దుర్భరము ! దురంతకము !!

(తెరలో చప్పుడు.)

రోష—ఓహో ! ఎచ్చటనో నరచరణ సంచలధ్వని యగుచున్నది. ఇది మహారణ్యము ! దొంగలు కారుగద !!

(రజాక్—దావూద్ ప్రౌ॥)

రజా—అరే బే ! మాకీ దొంగల్ గింగల్ మత్ సమఝో.

దావూ—మేమూ ధొరల్ గిరల్ హై.

రజా—(చూచి) (స్వగ) హారే! హారే కై సీఖుబ్ సూరత్ ఘఁకీతలదన్ని రంభా వూర్వషీ మేనా ధిలోద్మాకీ ఫిల్కా పీకి పిల్సీ సవాల్ సేసీ సవాల్ మెగెల్సీ నామూఫిక్ వుంది దీసీ నగల్ నాకీయెంక్కి నగల్ ధావూకూ యిచ్చీ మేం దీన్నీ నిఖా సేస్కుంటాం.

దావూ—(తనలో) హారే! ధీన్కి సూసినాకాడనుంచీ గుండెల్ ఘుబుల్ ఘుబుల్ హానీ వొళ్ళూ హంతా జల్ జలా జల్ జలా హానీ

మనూ్నా తెల్వటం లేదూ. దీస్కీ మేం మోల్వీఖాడా ధీస్కోనీ మెళ్ళీ షాదీ సేస్కుంటాం.

రజా—(రహస్యముగ) అరే! ధావూద్! దీస్కీ నగలూ నాకీ వొక్కటైనా జరూర్లేదూ.

దావూ—(రహస్యముగ) హారే! దీస్కీ షూనేతో తల్లీలాగా వుందీరా.

రజా—(రహస్యముగ) హాలాగావుంటే రజాక్ నీకీ తల్లీలాగా వుంటే దీస్కీ తూఛోడ్‌దేవ్! మేం నిఖా షేస్కుంటాం.

దావూ—(రహ) మాకీ కూడా హాదే వుద్యేషం.

రజా—(రహ) హారే! తల్లీకి యెలాగా షాదీ షేస్కుంటావురా! లుచ్ఛా!

దావూ—(రహ) తల్లీ హంటే రజాక్ క్యాసంస్తే నాదీ బిడ్డల్కీ తల్లీజే.

రజా—అరే! తూబడావట్టే మూర్ఖ్వాలాహైరే.

రోష—(స్వగ) వీరేదియో గుసగుసలాడుకొనుచున్నారు. చోరులగు నెవల దొంగతనము లనవసరము. ఇదేదియో సౌందర్య భ్రాంతిగా నున్నది. కానీ చూచెదము.

దావూ—(రహ) రే! రజాక్! నీకూ భీ నాకూ భీ వొకటీ వుద్దేషం వుండిందీ హాచ్ఛానై. వస్మే మనం లాడాయ్ షేస్తో వుంటే యిదీ హాడావడూ భాగ్జాయెగా. అందీకోషం ఎవకీ యిది నిఖా షేస్కుంటాదీ హాడ్డీ ధానీసమ్మతంనే మనం నడ్పావాలా. నీకీ హాజే హాపక్ హాయ్యేతో నాకీ సమ్మతం నాకీ హాదీ హాషక్ హాయ్యేతో నీకీ సమ్మతం కావాలా.

రజా—(రహా) అఛ్ఛా! చెలో! దాన్కీ హద్దూదాం.

దావ్రా—(దగ్గరకుబోయి) అగే బాలా! నీదీ మిాసా మాకీ హో
షక్ కుదిరిందీ పాలా. జల్దీ జల్దీ సునో మాడీగోలా.

రజా—హినో్క నిజవాబ్ జల్దీ దేనా రంగత్వాలా! మేం షెప్తేతో
యీడ్కీ షస్మత్. ఈడ్కీ షెప్పేతో మాకీ షస్మత్.

దావ్రా—(13.) అగే! ప్యారీ! నీకీ సునేతో హాడావాడ్ వున్నావ్.
హిందీసునేతో భడీజంగిల్. హిందూస్తానీ సునేతో నీకీ ధికూ్క మొకూ్క
లేమా. మాకీ దోనోకూభీ నీదీమిాదా...సా...లా...సా...
లా హోషక్ తగ్గిదీ. హాందూ్క షేతా ఈడ్కీ షేస్కుంటేతో
నవ్వ్యా మాకీతల్లీ. మాకీ షేస్కుంటేతో నవ్వ్యా యీడ్కీతల్లీ
నీకీ షకీగా షేఖ్ కిర్ మాకీ ఒుధక్కో వాక్టీమున్నీకి ఫసంద్ సేసి
మాదీ రూపం గీపం హాలం సంఘం ఫవుల్ ధర్పం సూసి
నిఖా సేస్కో. మా దీ షాలోచనాయినో్క.

రజా—ప్యారీ! నాకీ నీదీ నీఖా సేసేతో బిలాతీవారూమే. ఘసల్ సేసి
స్తాం. షాలోచి చూ మెహర్ బాస్ షేయువాలా.

దావ్రా—మాకీ జల్దీనిఖా సేస్కో. మేం హైద్రాబాద్ నబాబ్ గార్కీ
ఖాతాగాడీమన్మధూ.

రోష—(స్వగ) నాంఛసమానము స్థిరమైనది. ఇప్పుడేమి చేయువల
యునోకదా! వీండ్రకష్టులకంట సాటటారి పనికిరాదు. పోనిమ్ము.
నేనొకంగఢెబు సోదరిని ఒుక్కారముచూపుదునా! వీరు
మా రాజ్యములోనివారు కానిచో నేల భీతినందుదురు? ఇది
గాక వీరునేసి పాంతేములం దిరుగుచుంటినను దుర్యశము సము
తము వ్యాపింపఁజేయఁగలరు. నాసోదరుఁడిది యెఱింగిన మిగుల

సహాయముగదా! కానిమ్ము. కత్తికన్న కలముకన్న మిన్నయగు సౌందర్యాయుధముచేతనే జయించెదఁగాక !

దాపూ—ప్యారీ ! నీకీ హాలోచన హాయిందిలేదూ !

రజా—జల్దీబోలో బోలో.

రోష—సుందరాంగులారా ! మీరెవ్వరెవ్వరో నేనెఱుంగవచ్చునా ?

దాపూ—మేం హైదారాబాద్ నవాబ్ గారి తాతామన్మడూ హసీబోలిందీ లేదుబే.

రజా—మేం మన్మడూ భీనై ఉధిభీనై మేం భీజాపూర్ నవాబ్కా దివాన్హై.

దాపూ—ఈడూ దివాన్నై దివానాహై.

రోష—నేను మీయిద్దరిలో నీరజాక్షుని పెండ్లాడ తలచితిని.

రజా—(ఆనందముతో) అచ్ఛా ! ప్యారీ ! హంకూ మామిడిపళ్ళంలాగావున్న నీ పెదవిమీద వొకట ఖుమాహిప్పించూ (దగ్గరకు వచ్చును.)

రోష—ఉండుండు. నన్ను రెండవవానిని సరిగాచూడనిమ్ము. (చూచి) అవునవును. ఈ నా ప్రాణదే మిగుల సందగాడు. నేనీతనినే కోరుకొంటిని.

దాపూ—బహూత్ లక్కీర్ ! తమూంనసీబ్ ! అవ్ ! బాలా ! ఇధరావ్ ! (పె.) (రోషనారాను సమీపించును.)

రజా—(అడ్డముపచ్చి) జవ్యాన్ ! ఏయిబొంకొ పహిలే కోన్సానాం బోలాకే !

దాపూ—అఖ్రిత్షా సెప్పిందీ మాటానికార్స్ ! హంపర్ కర్తాబజర్దస్తీ

కర్తాక్యాహైతూ? నీదీమూజేఖకర్ సై తానాౘూఫిక్ వుండీ హానీ నీకీ చోడ్కర్ నాదీరిూడా హాపక్ ఐంతీ.

రజా—దేఖో అభీదేఖో! దీన్కామేం యిడ్సెమెల్లేతో ముసల్మాన్కా బచ్చా నహీంసమఝో! తూఖబడ్దార్!

రోష—అయ్యో! దావూద్! నీవీఃరూపిబారి నన్ను విడిచెదవా!

రజా—క్యాబే! నామర్దామాటాసెప్తావ్! దావూద్క్యా యియ్యాల సంపీమేసీ ఖబర్స్తాన్మే గోర్కట్టె నీకీనిఖానీకాటూక్కా హాకీ తెయార్.

రోష—దావూద్ నన్ను రక్షింపుము. రక్షింపుము.

దావూ—మేరీప్యారీజాన్ తూఘబ్రానఖో! ఈ యెద్వానేసే ఫిక్కామాటల్మే మాఃక్రీంతా[illegible]లేనూ. నీదీజాన్కోపు మూదీజాన్ఖోస్తుం దేఖో.

రజా—అవ్ బే సాలా (కత్తిదూయును.)

దావూ—నీకీ తర్వారలాగేతో నాకీ భీ తయ్యార్ హూం.

(కత్తిదూయును.)

రోష—(స్వగ) ఒకడుచస్సినచో రెండవవాడు సులభముగా నాపాలగును.

రజా—దేఖో మేరాచాలక్ హైతాన్.

దావూ—మేరాచాలక్ భీ దేఖోకీ హైంన్.

(ఇద్దఱును సాముచేయుచుండురు.)

దావూ—దేఖో! నీదీ ఫానం హాకామంమే యెగ్రిపోయింది.

(పొడుచును.)

రజా—(మరణించును.)


రోష—(తటాలున దావూద్ కత్తిలాగుకొని) తుచ్ఛుడా! చచ్చితివి నిలు నిలు. ఎందుబోయెదవు?


దావూ—అరే! అరే! హెంతా మోషం అరే! షైతాన్ సబర్ కరో! నీకీ ఖత్తల్ షేస్తాన్!

రోష—తుచ్ఛుడా! పేలిపోకు. (పొడుచును.)

దావూ—హా అల్లాయాఖుదా (మరణించును.)

రోషనార—చతుర్థాంకము.
సంపూర్ణము.





రోషనార.



పంచమాంకము.

ఔరంగబాదు ప్రాంతమందలి యరణ్యము.

(రామసింహుఁడు ప్ర॥)

రామ—(2శి) ఆహాహా!

గీ. నిబిడముగ దశదిశలందు నిండినట్టి
ప్రబల తిమిరముల్ తొలఁగఁ బ్రభాతమయ్యె
దురిత దాస్యాంధకారము ల్దొలఁగిపార
భరతభూమికి నింక ప్రభాత మెపుడొ?

(వినుట నభినయించి) ఈ వంక శబ్దమేదియో వచ్చుచున్నది.
(లక్షించిచూచి) ఇతఁడెవ్వడో మహారాష్ట్రునివలె నున్నాఁడు. ఇక్కడికే వచ్చుచున్నాఁడు.

రామో—(ప్రవేశించి) ఓహో! నావంటి యొంటరి బాటసారియే మరి యొక్కఁడు తారసిల్లినాఁడు. (ప్ర॥) అయ్యా! మీరెవ్వరు? ఎందాక గమ్యస్థానము?

రామ—నేను రసపుత్రుఁడను. నా పేరు రామసింహుఁడు. జయ

పురాధీశ్వరుఁడను. మోఅజీముకడ సేనాధిపతిని. ఇప్పుడటకే పోవుచున్నాను.

రామో—భగవంతుఁడు నా సంకల్పమున కనుకూలముగ మిమ్మిందు తారసిల్లఁ జేసినాఁడు- నేఁడెంతయు సుదినము. అయ్యా నేనును మోఅజీముకడకే పోవుచున్నాను.

రామ—మీ రెవ్వరు? ఏ పనికై మోఅజీమును చూడనరిగెదరు?

రామో—నా పేరు రామోజీ. నేను శివాజీ సేనానాయకుఁడను.

రామ—(స్వ॥) శివాజీ సేనానాయకునకు మోఅజీముతో పనియేమి? ద్రోహము తలంపలేదు గదా! ఏదేని రాయబారమునపై శివాజీ పంపెననుకొందమన్న నేను మొన్నగదా ఆతనిచే మంత్రబోధ చేయబడివచ్చుచున్నాను.

రామో—అయ్యా! మహారాష్ట్రమునకు రాజగడము తల్లివేరువంటి దని మీ రెఱింగిన విషయమేకదా? రాజగడ మంతరించిన గాని మొగల్ సామ్రాజ్యము చక్కఁగా త్రీవెలు ప్రాకదు. ఇంతకు మున్నే మోఅజీమనేక మారులు జనకు న్నానతిచే రాయగడమును ముట్టడించెను గదా! కాని దుర్భేద్యమగు నాదుర్గ మాతనికి సాధ్యముగాదయ్యెను. కాని, యాకోట రహస్యములనెల్ల నెఱింగిన సేనాని యిప్పుడాతని కవసరము. కావున, నే నిప్పుడాతని సన్నిధికేగి యారహస్యముల నెఱిగించి...... ఆర్యా! మీ వదన మట్లు జేవురించుచున్నదేల?......రాయగడమును మున్నూరు భటులతో మూఁడు గడియలలో ముట్టడింపజేసి...ఏమిది? మహాశయా! తమ కన్నులుగూడ జేవురించుచున్నవి!.........నా సేవకు ప్రతిఫలముగా మహా

రాష్ట్రమునందలి కొంత భాగమును గ్రహించి దానికి నన్నధి
కారినిగా నొనర్పఁ బ్రార్థించి -

రామ—(కత్తిదూసి) నీచా! పయోముఖ విషకుంభమా! మ్లేచ్ఛా
భిమానీ! మాతృద్రోహీ!

రామో—(కత్తిదూసి) ఆ! ఏమిది?

రామ—ఓరి ఛండాలుఁడా!

చ. అరులను జేర సిద్ధమయి నట్టి దురాత్ముఁడవీవు దుష్క్రియా
చరణ మొనర్చి పూజ్య నృపసత్తముఁడైన శివాజి వీడి యా
పరమ దయాళు నన్నను నపారముగాఁ దిని నేటికొక్క నే
ర్పరినని శత్రుసేవకిటు బాల్పడినాడవె బాలిశాధమా!

ఓరి దుష్టబుద్ధీ! కేవలావతార పురుషుని, భారత రాజ్య సేవా
పరతంత్రుని, సత్యశీలుని ఉదార హృదయుని, పుణ్య స్వభావుని, శివా
జని కుటిల తంత్రములచే నంతముచేసి తద్రాజ్యము నాక్రమింప దల
పోసితివటరా! మందమతీ? చూడుము నేనే నీకిపుడు దొంతతన
మిప్పించెద.

సీ. కంటకంబులచేత కడుదట్టమై భయం
కరమైన గద్దె సింహాసనముగ
చెవులు గింగురు వడ జేయు జంబూక సం
తతుల ఘోషలు తూర్యనాదములుగ
ఇంక నీ మృతికాల మెపుడని వీక్షించు
రక్షః ప్రేతతు లంగరక్షకులుగ

నిను గాల్చుటకునయి నిర్ణయించు స్మశాన
భూమియే నీరాష్ట్ర భూమిగాగ

గీ. సంతతము గాకిరెట్ట లక్షతలుగాగ
వల్లకాడగు నీవవవాటముందు
ఖడ్గధారను నీ శిరః కర్తనంబు
సలిపి నరకాధికారిగా నిలుపువాఁడ.

రామో—ఏమిరా నీ వాచాలత? నీ నీతులు విన విన నీవు గడిదేరిన రాజద్రోహివిగాఁ దోఁచుచున్నాఁడవే! కానిచో నీ స్వామి యగు మెహ అజీమున కుపకారము సలుప నేతెంచిన నేనెట్లు నీవిరోధి నగుదును?

రాఘ—ఓరి దుష్టమానసా? నీవు నా కొక్కనికే కాదు. అఖిల భారత దేశవాసులకును తీరని యపకారము చేయ సమకట్టి నాడవు. నన్ను రాజద్రోహినని నీవు పలికితివి! స్వదేశ రక్షణము నెదుట నాకీ రాజద్రోహ పాతకము తృణప్రాయము. ఇక నా యుద్యమమును స్పష్టముగ వినుము. నేను మోఅజీము కడ నున్నటులే యుండి తత్సేనా రహస్యములను శివాజీ కెఱిగించి తన్మూలమున దేశవిద్రోహ పాతకమునుండి బయల్పడ నెంచితిని. నా స్వామిద్రోహమున స్వార్థము శూన్యము. కాని నీవో.

సీ. సోమనాథుని గుడిలో మైలపడిన యీ
భారతీయ మత ప్రభావమునకు
స్థానేశ్వరమున శీతలమైన యాత్మ సా
మ్రాజ్య సమగ్ర శౌర్యాగ్నులకును

అక్బరు పాదుషా యంతఃపురమునఁ దూ
ల్యమున గుర్తించిన నిష్కళంకతకును
పరిపూర్ణముగ నలంఘిమ చేతఁ బడనున్న
రాష్ట్రీయ సుజన గౌరవమునకును

గీ. ప్రాణములు బోయునే ప్రభుపరుడు దలఁచె
భరతమాతృ కుమారుఁడై ప్రబలె నెవ్వఁ
డట్టి శ్రీ శివాజిని బట్టి యరులచేతి
కప్పగింపఁదలంచిన హంతకుఁడవు.

రామో—ఓరి పరనిందా రోగపీడితుఁడా!

గీ. మొగలు దాసుఁడవై నీవు మొగలులందు
జేయు కార్యంబె నే నిందఁ జేయుచుంటి
నన్ను నిందింప నీకును నాకు నింద
భేదమేమి! వాచాల? యీ వాదమేమి?

రామ—వాదమేమా! అట్లయిన వివరింతును వినుము.

చ. పరమదయాసముద్రుఁడయి భాసిలి, రత్నసమాన పుత్రిలన్
వరమతులం దరంగనిన భారతమాత, యుదారగర్భమం
దరయ శిలాస్వరూపమున నాయమ జన్మము గాంచినావురా
భరతకుమారమారక! యభాగ్యుఁడ! భారతరాష్ట్రనాశకా!

రామో—ఏమంటివిరా! నేనా భరతరాష్ట్రనాశకుడను. హిందువులకు
స్వరాజ్య పరిపాలనమున సామర్థ్యమొకటికలదా! అది లేకుం
టచేతనేగదా యఖిల సామ్రాజ్యమును దోపిడిగాండ్ర పాలు

జేసి దుష్టశాత్రవభేద్యముగ నొనరించినది! అట్టి దుర్భిక్షము కలుగకుండునట్లు నేనుతురకల సహాయముఁగోరుట దోషమా!

రామ—స్వామిద్రోహాత్మా! నీవంటి తులువలిట్లు ప్రబలి యంతశ్శాత్రవులగుచుండ స్వరాజ్యపాలనమున హిందువులకెట్లు సామర్థ్యము వచ్చును?

గీ. తెలివిమాలిన కుట్రలే తిండిగాగ
మితిమెఱుంగక బలిసిన మిమ్ముమోయ
బలముచాలని యబలయౌ భరతమాత
కిపుడె తద్భారమునుదీర్తు హీనకర్మ!

(కత్తి పెరికి మీదికురుకును.)

రామో—(కత్తిదూసి) ఓరీ! కలుషాత్మా! నీపొగరణంతును. చూడుము.

రామ—పలుకుల కేమిలే. నాకత్తి తళుకు లిటుచూడు.

(ఇద్దఱు యుద్ధము చేయుదురు)

రామ—దేశద్రోహాభిలాషి వగు నీకిదే ప్రాయశ్చిత్తము. (పొడుచును.)

రామో—హా! (నేలగూలును.)

రామ—కూలితివా! మంచిపని జరిగినది. ఈద్రోహి చచ్చినందున మహారాష్ట్రవంశమెల్ల గుండెలపై చేతులిడి నిద్రింపవచ్చును.

గీ. [illegible]నములకు బహుమానరీతులకు దు
రాశ వహియించి, శత్రువు లందుజేరి
భరతమాతను శోకంబు పాలొనర్చు
ద్రోహులకు నిదియేగతి తుట్టతుదకు.

(నిష్క్రమించును.)

రామో—ఆహా గుండెలలో పెనుబాధ. దీనినెట్లు సహింతును. ఇంతకన్న నధికమగు నాద్వేషమెట్లు తీరు?

(పురుషాకృతితో రోషనార ప్రవే॥)

రోష—ఏమియిది? ఎవ్వరో పాపము మూల్గుచున్నారు.

రామో—హా! నేనిక జీవితుకను గాబోలును.

రోష—(చుట్టునుం జూచి) దైవమా! ఈఘోరమేమి? విస్మయప్రదముగా నున్నది. ఎంత యాశ్చర్యకరము. నన్నానాడు బలాత్కరింపఁబోయిన రామోజీకాడా యీయభాగ్యుఁడు

రామో—దాహము. దాహము. (కన్నులు మూయును.)

రోష—ఈతఁడు తొల్లి నాకపకారముం దలపెట్టినను నాకిప్పుడు మిగుల జాలి గల్గుచున్నది. ప్రక్కన జలాశయ మున్నట్లున్నది. జలముం గొనివచ్చి దాహశాంతి జేసెద. (నిష్క్రమించి జలము గొని నోటఁబోయును.)

రామో—(కనులు విప్పి) హా బాధ బాధ ద్రోహీ రామసింహా హంతకా ఎంతవాడవురా. (కన్నులు మూయును.)

రోష—(స్వ.) రామసింహా ద్రోహీ యని పలువరించుచున్నాఁడే! ఆతడే వీనిని పొడిచియుండును. నాకపకారము చేసినవాఁడగుట సందేహపడునేమో. కాన నేనే మాటాడెదను. (రామోజీని డగ్గరి) రామోజీ!

రామో—(కన్నులు విప్పి) మీరెవ్వరు?

రోష—పురుషవేషమున నున్న రోషనారను.

రామో—రోషనారకు పురుషవేషమా? ఏల?

రోష—ప్రతీకార ప్రయత్నము.

రామో—ఎవరిమీద?

రోష—శివాజిపై. సర్వరాష్ట్ర నాశనముతో పాటుగా తత్ప్రాణ హరణము.

రామో—ఆహా! మరణకాలమున మనశ్శాంతికరమగు మాట చెవిని బడెఁగదా...ఆయుదంతము నేను వినవచ్చునా?

రోష—నేనెట్లు శివాజిని ప్రేమించి యాత్మార్పణము చేసికొంటినో నీవెఱుఁగుదువుగదా! అట్టి నన్నాతుచ్ఛుఁడు నిరాకరించె. అది యేకారణము.

రామో—నమ్మక మరల ప్రశ్నించుచున్నాను. నిజముగా నీకాతనిపై విద్వేషమేనా?

రోష—ఆవిద్వేషమే యిప్పుడు నాజీవములను నిలువఁబెట్టి నౌషధ ప్రాయముగ పనిచేయుచున్నది.

రామో—ఆనందమైనది. రోషనారా! నేనును శివాజీని ద్వేషించియే యున్నాను. తద్రహస్యప్రాచుర్య దోషముననే దుష్టుఁడగు రామసింహునిచే నీగతికి పాల్పడితి. బాధ బాధ. (దొరలును.)

రోష—నీకొఱకు నేనేమిచేయుదును?

రామో—తొలుత నేను నీయందు చేసిన దోషమును క్షమింపుము.


రోష—క్షమించితిని. తరువాతిమాట.


రామో—రాయగడరహస్యములను నేను పూర్ణముగ నెఱుంగుదును. మోఅజీమున కవి యెఱిగించి విజయము సమకూర్చి శివాజీ యెడల నాకుగల ద్వేషముం దీర్చుకొననెంచితిని. కాని విధి

ప్రతికూలుండయ్యె. ఇంచుక దరికిరమ్మా. (చెవిలో నేమో చెప్పి) ఈ రహస్యము మఱువకుము. రామసింహుని శివాజిని చంపి యవనవిజయముం గూర్చిన నాయాత్మ శాంతించును. నేనిక బ్రదుకను. హా! ఈశ్వరా! బాధ బాధ. (మరణించును.)

(తెరవ్రాలును.)

రోషనార—పంచమాంకము.
సంపూర్ణము.





రోషనార.



షష్ఠాంకము.

(ఔరంగబాదులోన మోఅజీం మకాం.)

మోఅ—(స్వగ॥) అబీమై క్యాకరుం. హా ఖ్యా పైసా కూడా మాదీ ఖజానాలో హిప్డా లేకుండా ఖాళీహుయ్యా. హోయిందీ. జల్దీ శివాజీకూ బంద్ కర్కే తీస్కేయెల్వాలా హనీ పాద్షావారీ హుకుం. హిషివాజీకూ షూస్తే హిందూస్తాన్‌మే బడా షూర్దా కామాఫిక్ వున్నాడ్. నకీ షివాజీతో లడాయీ హంటే గుండెల్ గాభ్రా హాతుందీ. ఈడీకేతో నేస్తు షేచీ పాద్షాకీ జయించీతే మాకీఢిల్లీరాజ్యం హావస్యం ధొర్క్యాతాదీ. హారే! హల్లా హెంతకాలం రాజ్యం హేల్నాకా నీమెధ్యా పాద్షా షచ్చేదీ హగ్బడాలేదు. పాద్షాషావళాలామాకీ రాజ్యంరావళా హనీ కూకుంటే బడాదేరీ హాతాడీ షివాజీకాం నేస్తం పట్టీ ఫాదుషాకా భర్తంపట్టీ ఢిల్లీరాజ్యాం పేతాపట్టే ఫాద్షా హైపోతాం. హాయ్ రే హాయ్. హాయిరే హాయ్......అరే! పీరూ సాహేబ్! హుక్కా లావ్.

పీరు—జీ హాఁజర్. (హుక్కాతో వ॥)

మోఅ—(హుక్కా పీల్చును) వో ఆనేవాలా కౌన్ హైదేఖో వరూ.

పీరు—సర్కార్ ఫౌజ్ దార్ మీర్ జుమ్లాసాబ్.

మోఅ—అరే హల్లా ఈమీర్ జుమ్లాగాడూ మూడీ ఫానాల్మీదా వొఖా షైతాన్లాగా వుండాడు.

(మీర్ జుమ్లా ప్రవే॥)

మీర్—సలాం సర్కార్... ఫౌదూ హుక్కా హెందీ తాగ్తారూ హొండీ ఘుండెల్ మాడీపోతాయ్.

మోఅ—(హుక్కా వదలి) హారే హల్లా నుహ్రూ వచ్చేతో మాకీ ఖుషీనే గాలీ కూడా పీల్చేదాన్కీ నసీబ్ లేదూ. హారే పీరూ నాల్కా హంతా హిగ్రిపోయిందీ తోడా పానీ లావ్.

పీరు—జీ (నిష్క్రమించును.)

మీర్—సర్కార్ ! శివాజీనే లడాయ్ సేయటాన్కీ వఖత్ హెప్డూ హెప్డూ హాసే లష్కర్ హాంతా ముష్కిల్ సేస్తాదీ. మాకీ హుకుం హియ్యాలా.

పీరు—(ప్రవేశించి మంచినీరు తెచ్చియిచ్చును.)

మోఅ—అరే ! షైతాన్కా బచ్చా ! యెద్వా ఖాళీపానీ యెవడ్కీ కావాలా (పానిబోసి) దారూ లావ్. అచ్ఛా వాలా.

పీరు—అచ్ఛా సర్కార్. (నిష్క్రమి॥)

మీర్—సర్కార్ దారూ తాగేది బంద్ సేయండీ ! పాద్షావార్కీ తెల్సిందీ హంటే మీకీ సాలా మాట తెస్తుందీ. సిచ్చా ఛీ హంతాతానే. అదీ ఖరాబ్ పని మానూలండీ.

పీరు—(ప్రవే॥) సర్కార్ దారూ వొక్కా బుడ్డీలో కూడా హగ్పడా లేదూ నాకీ. సాబ్ ఖాళీ హెయ్యాగయా.

మోఅ—అరే హాల్లా! వాక్టీ భీ లేదూ. మేం యిప్డూ హేం సేయి వాలా. మై క్యాకరుం. ధాకూ నహీ హంతే షక్తీ తప్పిందీ హాన్ల మాటా...అచ్ఛా రే! పీరూ తూ జాకర్ జల్దీ జల్దీసే అప్నా బాలామణీకీ లేకరావ్.

పీరు—బాలామణీ బోలేతో కౌన్‌హై సర్కార్.

మోఅ—అరే పాగల్ బాలామణీకా నాం మేరీ భోగంవాడూకా నాం సికీ హింకా తెల్సీ లేదూ.

పీరు—భోగం హమ్మావోకూ ఐసాబోలోడీ హిప్డూ మూకీ భాగా మాలుం హయ్యిందీ! (నిష్క్రమి)

మీర్—సర్కార్ వజీర్లూమేం మంచీషిప్తాం. హుజోర్లూమీరూ హినోక్వాలాహుంది. ధారూ ప్యారీ హుక్కా మూడూ యిడ్సీపెట్టండీ. ఇనిహాల్వాటోచేతా మీకీ రాజ్జెం రాచకార్జెం హాన్నీ యాద్ లేకుండా హయ్యాపోయిందీ.

పీరూ—జనాబ్ షాలా షాలా మోషం హయ్యిండీ. బాలామన్కీ మీరూ పైసా యియ్యాలేదూ హానీ రాత్రీ రాత్రి డేరా యిడ్సీ ఛాడ్‌తీసిందీ.

మోఅ—(తెల్లపోయి) హరే! ఛాడ్ హాల్లా మాదీ తక్దీర్ తకాత్రిర్ సేస్తాడీ తోస్తుందీ. మూకీ పానీలేదూ షారాబ్ లేదూ మేం యేమిషేయుతాలా మీవీ దిల్‌హంతా గభాయించిపోయిందీ హిప్డూ.........అరే యిది హంతా మీర్ జుమ్లాంకా మోషం బాలామణీకీ ఫరార్ సేయించీ డారూ హంతా దాసీయే సీ మాదీఖంట్లుంమీద ఖత్తీ యేసినాడ్.

మీర్—సర్కార్ హల్లా కా ఖసం. హమాకీ వోక్టీ కూడా తెల్సీలేదు.

మోలి—బాప్ రే! బాప్! చార్ తందుర్స్తే చార్ హజార్ రుప్యాతినీ యేసీ మాకీ ఫకీర్ సేసీ యెల్లీనావ్. బాలామణీ బాలామణీ మై క్యాకహుం?

(రామసింహుడు ప్ర॥)

రాము—యువరాజా! సలాము.

మోలి—రాంసింగ్! హింప్తూ మాకీ దిల్ హంతా గాభ్రాగా వుందీ మాకీ సలాం గిలాం మాలుం హతాదీ లేదూ.

(ఇటు నటు తిరుగుచుండును.)

మీర్—(స్వ॥) హీ రాంసింగ్ బద్మాష్. దుష్మకామాఫిక్ హగ్బతే తాడూ. షివాజీకీ యువరాక్కీ నేస్తం వేసీ గడ్‌బడ్ సేయ్ వాలా యిాడ్కీ వుద్దేశం హుండీ హనీ మాకీ తెల్సిండీ.

రాము—(స్వగ॥) యువరాజు స్థితి యిప్పుడు మాకనుకూలము గనే యున్నట్లున్నది. సారాయి సరిపోవుటయు బాలామణి పారిపోవుటయు ధనాగారము ధనాభావ మగుటయు మాకనుకూలములే శివాజీ మహారాజిపుడీ మూడును పంపినాడు. కానీ చూతము. (ప్ర॥) సర్కార్ మేమందఱమును మీ శ్రేయముం గోరి తడుములు కట్టుకొని యుండగా మీరేల విచారింపవలయును? తమ దుఃఖమునకు హేతు వేమి?

మీర్—(స్వగ॥) ఈడీ మిఠా మిఠా బాత్ హి నేతో హమాకీ ఫేట్ హంతా మండీపోతూంద. దుష్మన్ సాలా.

రాము—(ఉత్తరమును తీసి చూపి) యువరాజా! మీకష్టమునుం దీర్ప దలచి రేపు శివాజీ మీకీయుత్తరమునువ్రాసినాడు. (ఇచ్చును.)

మీర్—(ఆత్రిముతో) క్యా? క్యా? శివాజీ బద్మాష్ మీకీ ఖత్ వ్రాసిందీ సర్కార్? జల్దీ జల్దీ లిఫాఫా సింపీయేసీ కాగజ్ ఖోల్కే సద్మండీ ఆడూ మస్కే బడాదుష్మన్.

రామ—మీర్ జుమ్లా! ఏమి నీకీతొందర! నీమాటల తీరు చూడఁగా నీవే ప్రభుఁడవుగను, యువరాజేభృత్యుఁడుగను, నున్నట్లున్నారే! నీపాటి తెలివితేటలీయువరాజునకు లేవని తలంచియేనా మితిమీరి భాషించెదవు! ఒడలు తెలిసికొనుము.

మీర్—బద్మాష్! నిశ్చయంగా నీకీ దుష్మన్ వుండావ్ రా.

రామ—హీనజాతకుఁడా! మితిమీరిన ప్రసంగములఁ జేసెదవు? దుష్టవాక్యము లాడితివా. నాలుక చీల్కలు చేసెద. జాగ్రత. (కత్తి దూయును.)

మీర్—(కత్తిదూసి) బద్మాష్! క్యాహైరే! సెప్పేది త్యాగం సేసేదీ ద్రోగం లుచ్చా! లడాయ్ సేసేటికీ ఖుషీవుంటే ఆవ్ రేసాలా.

మోతి—(నడుమునడ్డపడి) ఖైర్ జీ! ఖైర్! హాల్కాబాత్ మే జోగ్రి హాం సేస్కుంటారూ హెంద్కే? (ఉత్తరముచూచి) రాంసింగ్! ఖత్ మేఉన్న భాత్ నాకీ మాలుం హయ్యిందీ లేమా సట్కిషివుప్పా ఖోడా (ఇచ్చును.)

రామ—(చదువును.)

రాజగృహము.

శ్రీ యువరాజగు సుల్తాన్ మెహ

మ్మద్ అజ్జీంగారి దివ్యసముఖమునకు—

యవనసామ్రాజ్య శ్రేయోభిలాషియగు శివాజీ వ్రాయు విశేషార్థములు.

శ్రీ యువరాజా!

నీవు నీతండ్రిగారి యాలోచనవలన నాతో రణమాచరింప నరుదెంచితివని తెలిసికొంటిని. రణము కేవల మిప్పు డనవసరము. ఏమనిన, నాకు మీరాజ్యములపై భ్రాంతిలేదు. నారాజ్యమే నాకధికము. అదిగాక మీరు జన్మముచే మహమ్మదీయు లయినను, హిందూదేశమే మీకును నివాసమగుటచేత మీరును భారతమాతృ పుత్రులే. అట్లగుటచేత సోదరప్రాయులమగు మనలో మనకు కలహములు పనికిరానివి. మీతో మైత్రియే నాకు ప్రీతి. కావున నాస్నేహమునకు బ్రమాణముగా నీలేఖతోపాటుగా కొన్ని బహుమతులను బంపితిని. దయతో స్వీకరించి మాస్నేహమును నిలుపవేడు

మీహితుడు,

"శివాజీ"

లేఖాంతర సందర్భమిది. ఇంక శివాజీ పంపిన బహుమతులు రెండులక్షల రూపాయలు. ఇద్దరు వేశ్యలు, రెండుపెట్టెల సూరతు సారాయిబుడ్లు. అవి యావల గుడారమునందు పెట్టించితిని. తమ యానతిప్రకారము వర్తించెదను.

మోఅ—హాశే! ఖుదా! మాకీదిల్ ఫసం హైనా బహుమానం పంపినాడ్. దో లక్షారుప్యా దో కంచెన్ దో పెట్టీషూరత్ దారూ వాహెవా! రాంసింగ్! శివాజీ హంటేనాకీ దుష్మన్‌తల్సిందీ హింతాకాలం శివాజీ అచ్ఛా అద్మీలాగా హాగ్బడ్తాదూవోయ్.

మీర్—సర్కార్వార్కీ బుద్ధిస్వాధీనం లేదూ తోస్తూంది. బద్మాష్ శివాజీ యేసీనా పట్టీమే మీరూ పడిపోయి అచ్ఛావాలా

హానీ తల్సినార్. సానీ సూసీ సారా సూసీ మీకీ అక్కల్ ఘుమాయించిందీ. మీరు షూస్తే ఛోటా బచ్చా! మేంయిలా గంటే హుల్లా పల్లా బాపారం షాలా షాలా షూచీ వుండాం. షివాజీ మీకీ మోపం తల్సినాడ్. మాదీ మాటా బుడ్డా అద్మీకా మాటా థోడా ఖాతర్ సెయ్యాండీ సర్కార్. మాదీ షరీరం బాడ్షాకీ ఖాత్ ఊస్ సీదాఖల్ పర్సీ వుండాం. హిప్పూ ఆకర్. పాద్షాకు ద్రోహం సేయివాలా హంటే మాకీ ఘుం డెల్ ఘుటుల్ మంటాయీ సర్కార్.

మోఅ—మీర్ జుంలా బాత్ కరో మత్. ఛూప్ రహెూ. రాంసింగ్ షివాజీకీ మాకీ బాగా సేమ్తం షేయించే భారం నీదీ పీరూ జల్దీజావ్. షివాజీ పంపించినా దారూలుక్కా ప్యారీలుక్కా హిలాగా పంపీ పైసా ఖజానామే పెట్టమనీ షెప్పూ.

పీరూ—అచ్ఛా సర్కార్ (నిష్క్రమి)

మోఅ—సలాం రాంసింగ్. మీరు హింకా హెల్లండీ. సాలా ఖుషి షేసినార్ మాకీ. మీర్ జుంలా తుంబీజావ్.

మీర్—సర్కార్! షివాజీ మీదా లడాయీ షేసేధాన్కి హుకుం యిప్పించండీ జల్దీ.

మోఅ—అరే షైతాన్. ఛూప్ రహెూ ఫిర్ భీ మై కహతాహుం జా ఇధర్ సే నీదీ మాటా హోస్తే. హోస్తే. హాలో షిస్తాం.

రామ—(స్వ) ఈధనము, ఈవేశ్యానుభవము, ఈసారాయి తీవు వరకు అనగా అధమ మొక నెలదినములీ మోఅజీ మీకా ముప నుండదు. ఇతడు తిరిగి పునర్జన్మ మెత్తి కన్నులు దెరచు నప్పటికి శివాజీ చేత సింహగడమే కాదు. దక్షిణాపథమే

జయింపఁబడును. నాకర్తవ్యము దీర్చితి. ధన్యుడ. (వ్రి॥) యువరాజా ! సెలవు. (నిష్క్రా॥)

(రామసింహుఁడు నిష్క్రా॥)

మోతి—మీర్ జుంలా. మై తీసీరితఫా బోల్తాహుం జావ్ జల్దీ.

మీర్—(స్వగ॥) యువరాజ్కి యిడ్సి వెల్లతాన్కి మనూ రాదూ. క్యాకరుం. సాబ్కా వుండీ జగ్గే పసీ షూస్తాం. (నిష్క్రా॥)

మోతి—అరే షువర్కా బచ్చా ! పీరూ జల్దీ ఆ జావ్ ! క్యా వాస్తే ఎక్నాదేకీ.

పీరు—(బుడ్లతో ప్ర॥) ఆతాహుం. సర్కార్ ఆతాహుం.

మోతి—(తాగి) వా. వా. సూరత్కా దారూ కైసా మజాహై. హిందీ ఫరంగీ హంగ్రిజ్ లోక్ పీనేకా దారూ కావాలా. శివాజీకా మెహర్బానీ సే హంకూ మిల్ గయా. పీరూ ! జల్దీ జాకో ఖంచన్ వాళ్కి లే ఆవ్.

పీరు—అచ్ఛా సర్కార్ (నిష్క్రా॥)

మోతి—(తనలో) హరే ! నసీబ్ హంటే మాక్కీ కాని యెవడ్కి హుండీ నసీబ్ ! అచ్ఛా వఖత్ హల్లా మాకీ ఖావాలే హన్నావన్నీ యిచ్చియేసినాడ్ నసీబ్ కావఖత్ ఆయాతో ఫేడాఫడ్డే భెల్లం ఖావాలా ఔర్ క్యా ? హరే ! దేఖో దేఖో! దోఖంచన్ ఆతీహై హుసార్కే హుండ్వాలా. (తాగును.)

(చంపా చంబేలీ అను ఇద్దరు వేశ్యలతో పీరూ ప్ర.)

పీరూ—సర్కార్ ! హిద్దో భోగంవాళ్లూ వచ్చినార్ ఖండ్లూయిప్పీ షూడండీ. (స్వగ) బాపేరి ! యీళ్ళుహొందంషూస్తే నాకీ దిల్ ఖరాబ్ హతాహుండీ.

మోఅ—రే! లుచ్ఛా పీరూ హీర్కి షూసీ ఘుట్కల్ యేస్తావుం డావ్ బే. జావ్ బద్మాష్ (తన్నబోగా పీరూ పారిపోవును.)

చంపా, చంబే—యువరాజుగారికి సలాములు.

మోఅ—అచ్ఛాసలాం. ప్యారీల్ మీకీనాం హేంటి బోలండీ.

చంపా—నాపేరు చంపా.

చంబే—నాపేరు చంబేలీ.

మోఅ—మీకీ కూడా థోడా థారూ యేస్కోని నాచ్ శేయువాలా మాకీ ఖుషీహై.

వేశ్యలు—మాకు త్రాగుడు అలవాటు లేదండి.

మోఅ—అచ్ఛా! నైతో నాచ్ హైనా సేయండీ!

వేశ్యలు—చిత్తము. (ఆడి పాడుచుందురు.)

మోఅ—బలే బలే వా వా. అచ్ఛారంగేలీ రసేలీ. (రెండవ బుడ్డి త్రాగి) హర్ నేదారూకా మజా! తలాగిలా కలిగ్రిం భూప్రి పంచకం హంతా గిర్తావుందీ వహ్వారే చంపాకీ ఛంబేలీకీ మాకీ బల్ జోడూ. (పడిపోవును.)

(పురుషాకృతినున్న రోషనార ప్ర.)

రోష—ప్రభువిశ్వాసముగల మీర్ జుమ్లా నేను రోషనారా నను మాటవిన్నంతనే యిచ్చటి కల్లోలమంతయు నెఱిగించెను. ఇక మీద మోఅజీం రామసింహుల బంధించి సేనానాయకత్వ మును నేనే వహించి ద్వేషాగ్నులం జల్లార్చుకొందునుగాక! (లోనికరిగి ఆశ్చర్యపడును.)

వేశ్యలు—(నృత్యము నిలిపి తెల్లపోవుదురు.)

రోష—ఎంతఘోరము కన్నులఁబడుచున్నది! ఈరాజశిబిరమున నీ వేశ్యల నడుమ త్రాగి తూలి పడియుండెనా యువరాజు. పాపము శమించుగాక! ఓసీ తొత్తులారా! మిమ్మా శివాజియే పంపెనా? నిజముచెప్పరేని చంపెదను.

వేశ్యలు—(వణకుచు) చిత్తము.

రోష—యువరాజునకు మత్తుగల్గించి జ్ఞానశూన్యుని చేయుమనియేనా వాఁడు పంపినది!

వేశ్యలు—చిత్తము.

రోష—మీర్ జుంలా ఇటురమ్ము.

(మీర్ జుంలా ప్ర.)

రోష—ఈవేశ్యలను కారాగృహమున బంధింపుము.

మీర్—అచ్ఛా (వేశ్యలతో నిష్క్రా.)

రోష—(స్వగ) మోఅజీమునకు పూర్తిగా మత్తెక్కియున్నది. యీలోన నొకపని చేయవలసియున్నది.

(మీర్ జుంలా ప్ర.)

రోష—మీర్ జుంలా!

మీర్—హాంకూ హుకుంకాహై అమ్మా!

రోష—నీవు నన్ను అమ్మాయని పిలువకుము. నాపేరు శూరసింహుడు.

మీర్—అచ్ఛాజీ శూర్ శింగ్ మహారాజ్.

రోష—కలము కాగితమును గైకొని నేను చెప్పినట్లొక ఫర్మానా వ్రాయుము.

మీర్—(వ్రాయనుద్యమించును.)

రోష—(చెప్పుచుండగా మీర్ జుంలా వ్రాయును.)

ఔరంగజేబు పాదుషాకు ప్రియపుత్రుండనగు మో అజీం అను పేరుగల నేను మిగుల వ్యాధిపీడితుండనై యుండుటచేత ఈ ఫర్మానా మూలకముగా ఆజ్ఞాపించునదేమనగా రామసింహుండను పేరుగల ఈ సేనానిని నాకు మారుగా నియమించుచున్నాను. ఇతని యాజ్ఞలను నా యాజ్ఞలుగా మన్నించి నేడే శివాజీపైకి దండెత్తి పోవలయును.

మీర్—ఔర్ క్యామహారాజ్.

రోష—ఇక నేమియును లేదు. మత్తు విడకముందే మోఅజీము చేత దీనిపై సంతకము చేయింపుము సంతకమేలనని యడిగిన సారా కొరకని సర్దివేయుము.

మీర్—అచ్ఛాజీ. (దగ్గరకేగి) సర్కార్! థోడా ఉఠియే ఏ కాగజ్ మే దస్ఖత్ కర్నా.

మోఅ—(కన్నులుమూసియే) అగే చంపా క్యాబే చంబేలీ దస్ఖత్ హోంద్కే మాకీ వో ఖా ఘుమా దేదేవ్ ఔర్ దారూఖి దేవ్.

మీర్—సేవకుండు సంతకము లేనిచో సారా యీయననుచున్నాండు.

మోఅ—అచ్ఛా! మేం మాడీహాత్ తు కూదేతూం దస్కత్ కర్ లేవ్.

మీర్—(చేతులు పట్టుకొని సంతకము చేయించి) అచ్ఛా! అభి దారూలావుంగా ఆప్ సోజాయియే.

రోష—ఏదీ ఫర్మానా (పుచ్చుకొని చదివి) ఎవడురా అక్కడ.

(పీరూ భయముతో ప్ర.)

రోష—నీవు వెంటనేచని, రామసింహుని మోఅజీం పిలచెనని పిలచుకొనిరమ్ము.

పీరా—అచ్ఛాజీ (నిష్క్రి.)

రోష—మీర్ జుంలా ఇక నిక్కడకు రామసింహుఁడు వచ్చును. పాత్రి యశః నిరాయుధుడై వచ్చును. నీవు ముందుగా నీ తాత్రిగుబోతు నిటనుండి తప్పించి వేశ్యలున్నచోటనే బంధించి ముప్పదిమంది భటులను గుడారమునకు చుట్టునుఁ గావలియుంపుము. నేను రామసింహునితో ప్రసంగించుచు, నడుమ శ్రీ శివాజీకి జయ్. అని మీకు సౌజ్ఞార్థ ముచ్చరింతును. తోడనే నీవు భటులతో వచ్చి రామసింహుని బంధింపవలెను. గ్రహించితివిగదా!

మీర్—హాంతా మాలూంహైందీ మహారాజ్.

రోష—ఈకులనాపకు నావలకీడ్చి వేయుము.

మీర్—(మోఅజీమును మోసికొనిపోవును.)

రోష—అల్లదేవచ్చునది రామసింహుఁడు. ఇక నా పాత్రాభినయము నందు జాగ్రత్త వహింపవలయును.

(రామసింహుఁడు ప్ర.)

రామ—ఓరాజపుత్రా! నీవిక్కడ నూతనునివలె నున్నావు. నేను నిన్నెఱుఁగను. శ్రీ సుల్తాన్ మోఅజీంవారు నన్ను పిలువనంపిరి. ఎక్కడనున్నారో ఎఱిఁగింపఁగలవా?

రోష—రామసింహమహాశయా! మిమ్ములను నేనే పిలువనంపితిని; మోఅజీం కాదు.

రామ—నీవా? నీవెవ్వఁడవు?

రోష—నేను శ్రీ శివాజీ పంపగా వచ్చినవాఁడను. అతని యాజ్ఞచేతనే తటాలున గుడారమునొచ్చి మోఅజీముని బంధించి సైన్య

మును చీకాకుచేసి, లోబరచుకొని, సంగరములేని విజయము సంపాదించితిని.

రామ—ఔరా! ఆశ్చర్యము!

రోష—ఇంకను మూఁడు దినములకావల శ్రీ శివాజీ ప్రభువారాక సభ చేయును. మిమ్ముల నానాటికిఁ గొనిరమ్మని పలుక నేను వచ్చితిని.

రామ—ఆహా! తప్పక వచ్చెదను.

రోష—ఆనందమానందము. జయ్ శ్రీ శివాజీ మహారాజ్కీ జయ్.

(మీర్ జుంలా సైనికులతో వచ్చి రామసింహుని చుట్టుముట్టుదురు.)

రామ—ఓరీ! ద్రోహాత్మా! యెంతపని చేసితివిరా! (మీర్ జుంలా చేతనున్న కత్తిని లాగుకొని) తుచ్ఛులారా! ఇక జూడుఁడు. (కత్తిని త్రిప్పును.)

రోష—భటులారా! మీర్ జుంలా ఈద్రోహిని పట్టి బంధింపుఁడు. కాదేని నఱికివేయుఁడు. (నిష్క్రి.)

రామ—ఇఁకనిందు జాగుసేయరాదు. అపాయమగును. చేతికందినంత దర జావమోది పారిపోయెదఁగాక!

(సాముచేయును.)

మీర్—రే జాఫర్ జలాల్ అక్బర్ ఖాన్ హాసనలీఖాన్ ఇన్కూపకడో పకడో మారో మారో.

రామ—(అందరను గాయముల పడఁజేసి) జయ్ శ్రీ శివాజీ మహారాజ్కీ జయ్. (పారిపోవును.)

(రోషనార ప్ర.)


రోష—మీర్ జుంలా! ఏడీ రామసింహుఁడు?


మీర్—సబ్ కుమార్ కే ఏక్ దం భాగ్గయా మహరాజ్.

రోష—ఔరౌరా! ఎంత తెలివితక్కువపని జరిగినది. సరే దీనికేమి? నీవు వెంటనే సేనలం గూర్చుకొని బహిరంగ యుద్ధమున కాయత్తమైయుండుము. రామసింహుని మాట తరువాత యోచింతము.

(అందరు నిష్క్రమింతురు)

రోషనార—షష్ఠాంకము.
సంపూర్ణము.





రోషనార.

సప్తమాంకము.

1 వ రంగము.

(రాజగడము శివాజీ దర్బారు.)

(శివాజీ, మోరోపంతు, త్ర్యంబకరావు, నేతాజీ, గంగాధరుండు, దండనాథులు, సభికులు ప్ర॥)

శివా—అష్టప్రధానులారా! దండనాథులారా! సభ్యులారా! సింహగడ విజయమునకై నావలన నాజ్ఞాపింపఁబడి యరిగిన మహావీరుఁడగు తానాజీ, మాలసురే యెప్పటివలెనే యిప్పుడుగూడ స్వపరాక్రమముం బ్రదర్శించి యాదుర్గమును, సాధించెనను శుభవార్త నాకిప్పుడే తెలిసినది.

అందరు—జయ్! మహారాష్ట్రకి జయ్! భరతమాతకు జయ్! శ్రీ ఛత్రపతి శివాజీకి జయ్!

శివా—ఇంక మన రాజగడమునకు తురకల భీతియుండదు.

త్ర్యంబ—దేవా! కీడుఁదలంచి మేలుదలంప వలెనని యున్నదిగదా! కావున శత్రుసన్నాహమునకు కూడ మనము సాధ్యమైనంతలో నుండనే వలయును.

నేశా—దేవా! నాకుగూడ నట్లేతోఁచు చున్నది.

గంగా—సింహాగతము మనచేతులఁ జిక్కిన వార్తవిని ఁగివచో మోహ జీను కోపమున మనపై కెత్తిరాఁగలడు. అప్పుడు మిగుల ప్రమాదముగదా! ఇప్పుడు రణప్రయోజకులగు భటులో నాల్గువేలకన్న కధికముగ మనకడ లేరు. త్వరపడవలయును.

మోహ—మిత్రులారా! మీపలుకులు నిజమే కాని, మోహజీనుకడ దండనాథుఁడగు రామసింహుని ద్వారా మనమాతని లోఁబరచుకొన్నందున, నావిషయమై మిగుల భీతిల్లఁ బనిలేదు.

(ప్రమాదము-మోసము-మోసము- కార్యవిఘ్నము- అనుచు రామసింహుఁడు పటాక్షేపమున ప్రవేశము.)

అందరు—(ఆశ్చర్యపడుదురు.)

శివా—మహాశయా! ఏమి యీతొందరపాటు ఏమి యీకలవరము.

రామ—ప్రమాదము-విఘ్నము-మోసము.

మోహ—ఎట్టి ప్రమాదము? ఎట్టి విఘ్నము?

రామ—ఎవఁడో శూరసింహుఁడట! నే నెన్నడు గని విని యెఱుంగనివాఁడు. మోహజీనును బంధించి సేనల లోబరచుకొని సేనాధిపతి యయి నన్నుఁ గూడ బంధింపఁ దలఁచి మనపై కిప్పు డెత్తి వచ్చుచున్నాఁడు. రేపు సాయంకాలముగా చేరఁగలడు.

మోహ—హా నిజముగా ప్రమాదమేకదా!

శివా—మంత్రివరా! అధైర్యమువలన నేమిలాభము! మహాశయా! శత్రుసైన్యముల మితిని మీ రెఱుంగుదురా?

రామ—ఇరువదినేల కాల్బలము, ఎనిమిదివేల అశ్వదళము, నలువది గజములు, ఇరువదిరెండు ఫిరంగులు.

అందరు—భయంకరము, అపార సేనాబలము.

శివా—ఆహా! రిపు లింతలో నిట్లు దాడివెడలుదురని స్వప్నమందైనఁ దలపమైతిమిగదా!

రాము—దేవా! చేసిన వాగ్దానమును చెల్లించుకొనలేనైనతి. అయినను, భీతిల్లవలదు. నావలెనే సహాయుఁడు కాఁగల జయసింహుఁడను నింకొక దండనాథుఁడు గలఁడు. అతని యాధీనమున, తొమ్మిదివేల రాజపుత్రులు గలరు. సేనాని మానపక్షమునకుఁ ద్రిప్పగలను.

హీరో—భాగ్యము.

శివా—రామసింహ మహాశయా! మీసహాయమునకు మిగుల సంతోష స్వాంతుఁడనైతిని. ఐనను, "అన్యథా చింతితం కార్యం దైవమన్యత్ర చింతయేత్" అనునట్లు మనమెప్పటి కప్పుడు కనుగల్గి మెలఁగవలెను. మన సేనలకు పదిరెట్లు సేనలు శత్రులకడ నున్నారు. కావున నిక మనకొక్కటే నిరపాయోపాయము గలదు. నేతాజీ దండనాథా!

నేతా—స్వామీ అవహితుడఁను.

శివా—నూర్వురు మావళేలతో వెంటనే సింహగడమున కరిగి నామాటలుగా నిక్కడి పరస్థితులను, తానాజీ కెరిగించి యిట్లుచెప్పుము.

గీ. అన్నపానీయములు లేకయున్న సరియె
ఘనతరాపాయ మేది మూడినను, సరియె
యొడలిలోఁ బంచప్రాణంబు లుండుదాక
సింహగడ మరికరములఁ జిక్కనీకు.

సీతా—మహాభాగ్యము నాకింక సెలవిచ్చెదరా ?

శివా—మంచిది పోయిరమ్ము.

సీతా—(నిష్క్ర.)

శివా—సభాసదులారా ! మనవద్దనివ్వాడున్న యీరెండువేల సేనలను గంగాధరుని నాయకత్వమున విడిచి వెంటనే పునహాపురి కిరిగి వలయు సేనలంగొని సమయమరసి తురకల నెదుర్కొందుము గాక ! అంతదనుక మీర ప్రమత్తగ మెలంగ వలయును.

రామ—దేవా ! జయసింహునిఁగలసి మాటాడుటకు నాకనుజ్ఞ నీయ వలయును.

శివా—మహానందము.

రామ—(నిష్క్ర.)

శివా—సభ్యులారా ! మనకొరక నిమిషమైన వ్యవధిలేదు. ఈనాటికీ సభ ముగింతము.

అందరు—జయ్ ! శివాజీమహారాజుకూజయ్.

(తెరవాలును.)

---

2. వ రంగము.

యుద్ధభూమి.

(పురుషవేషధారిణియైన రోషనార ప్రవే॥)

రోష—ఓ మహమ్మదీయ సేనలారా !

చ. రణమిక స్వల్పకాలము రమ్యముగాఁ గడతేరుఁ జూడుడీ

ఘనతర బాహువిక్రమ జగన్నుత శౌర్యధనాఢ్యులార ! సే

పనుబురికొల్పి మీరలిక నల్గడలన్ ఘనదావవహ్నులై
కొనఁగొని కాల్పుడీ రిపుల భీషణధీర చమూవనంబులన్.

తనకు సహాయమగునని జయసింహుని సేనల నపేక్షించిన రామసింహునకు వెండియు శృంగభంగమైనది. ఓసేనాపతులారా! మీతో నేనిపుడొక రహస్యవార్తను దెలుపుచున్నాను వినుఁడు. మన సేనలీ మరాటీలదండుల కాగలేకున్నవి. తుచ్ఛుఁడగు శివాజీ స్వీయ చాతుర్యమున నెటనుండియో యాబలంబులం గూర్చుచున్నవాఁడు. బహిరంగమగు నీరణంబీవిధంబున మరి రెండు దినములు జరిగినయెడల మనకు తప్పక పరాజయముగలుగును. కావున నేనొక యుక్తినూహించితిని. రాజగడమునకు రహస్యమగు నొక పర్వతద్వారము గలదు. దానినుండి లోనఁబ్రవేశించితిమా యాకోట సాధ్యమగును. పిదపపని సమయాంతరమున మీకెఱిఁగింతును. ఈరహస్యమును మిగుల గుప్తముగా నుంచుఁడు. ఆహాహా! ఆదిశఁ దిలకింపుడు. ఎవరాసేనాధిపతి? ఎంతపరాక్రమముం బ్రదర్శించుచున్నాఁడు! సైనికులారా! ఇదే నేను వచ్చితిని నిలుఁడు. నిలుఁడు. అల్లాడీన్. (నిష్క్రమించును.)

3. వ రంగము-అదే యుద్ధరంగము.

(శివాజీ, మోరోపంతు, నేతాజీ, ప॥)

శివా—ఓజగజ్జననీ! భవానీ! నీ కుమారులమైన మరాఠీ వీరభటులము; మమ్ము దీవింపుము.

సీ. కరములు కలిసింప గన్నసుతుల పొత్తిళ్ల
నుంచుక తుడముద్దు లొసగినారు
పతులను విడలేక బావురంచేడ్చెడు
వెలదుల విడలేక విడచినారు

నిలువునరాలు కన్నీటితో దీవించు
దీవనములకు మోదించినారు
మరలి వచ్చుటయింక మనకున్నదో లేదో
యని జన్మభూమి బెల్లరసినారు

తే. గీ. బహుళ రణసాధనంబుల బదనుపరచి
మొక్కవోవని ధైర్యాన భూరిరణ తి
లాంగణంబున పాదంబుల నిడినారు
విరునీపుత్రులిపుడు దీవింపుమమ్మ.

మోరో—దేవా! మనమహారాష్ట్ర బలంబులు నేడుమిగుల నప్రమత్త ప్రతాపంబున బోరుచున్నవి. ఐనను, మీరలొకమాటు దేశభక్తి పూరితమై వీరోత్సాహకరంబగు ప్రబోధమును సేనలకు గావించిన సేమమని నానమ్మకము.

నేతా—మీకలసట వచ్చునేని మేమును మాయోపినంత ప్రబోధింతుము.

శివా—అట్లే చేయుదము. (తెరవంక, జూచి) ఓవీరమరాఠీ పుత్రులారా! హర్ హర్ మహాదేవ్. మీకు సంతతవిజయము సమకూరుగాక! మీకు ప్రభువగు నీశివాజీ యిట్లు చెప్పుచున్నాడు. మీరత్యుత్తమ జన్మముగలవీరులు. పుణ్యాత్ములు. ఏమందు రేని

ఆ. పరికరములుదాల్చి భరతరాష్ట్రమునకై
దురమొనర్ప నదను దొరుకుటరుదు
దొరకెనా స్వరాజ్య పరమావధినిజెంద
ప్రాణచయము నసిని వదలుటరుదు.

ఇందు మీకు మొదటియుద నిదివరకే లభించినది. రెండవదియు కొందరికు లభించినది. వెన్నిచ్చిపారి పిరికిపందలుకాకుండ నున్నజాలును. రణమందేమైనను మీకు భీతిలేదు.

నేతా—దేవా! పడమటిదిక్కునన్న సేనలు విజయమునసే యున్న విగాని యీదిశయందు మిగుల శిథిలములుగనున్నవిచూడుడు.

శివా—ఔనుసుమా! ఓమహారాష్ట్రవీరవతంసులారా! హరహర మహాదేవ్! మీప్రభువగు శివాజీ యిట్లు చెప్పుచున్నాడు వినుడు. మీకభిముఖములై యిప్పుడు సంగ్రామ మొనర్చు చున్న యీయవనసేనలు హిందూదేశ స్వాతంత్ర్యమును విచ్ఛిన్నము చేసియున్నవి. మన పవిత్రదేవాలయములను నేలమట్టము చేసినవి. మనపల్లెలంగాల్చి పట్టణములను దోపిడిచేసినవి. మనయబలలు గోలు గోలు మనుచుండగా చెఱబట్టి చెఱచి మానభంగము చేసినవి. పవిత్రమగు భరతరాష్ట్రమును తులసి వనంబున మొలచిన గంజాయిమొక్కలివి. వీనిని సమూలముగ నిర్మూలింపవలయును. ఈకంటకములఁ బెరకివేయనిచో భావిజనారిష్టము, భరతసామ్రాజ్య నాశనము సంభవింపక తప్పదు. మరల మరల వచించుచున్నాను. నాయుపదేశ మాలకింపుడు. మరల సింహగడము వారికిఁ జిక్కినచో రాజగడముపైకి నల్లేరు మీదికి బండివలె వచ్చిపడెదరు. రాజగడము పోయిన మనరాజ్యమే పోయినట్లగును. కాననో వీరవరులారా! రణరంగమున జరాభవ పరాజయముల నెఱుంగని శూరులారా! వీరభారతమాతృ గర్భసంభూతులైన మహాధీరులారా! ఈనాడు,

చ. మనకు బరాజయంబయిన మాతృపరాభవమైన యట్టులే
మన ఘనకీర్తివమ్మయిన మాతృయశంబు వినాశమందులే
మనకు జయంబుగల్గిన కుమారులమై భరతాంబగర్భమం
దున జనియించినామని యితోధిక గర్వము గాంచనొప్పగున్.

ఇంతేకాదు. మనభావ్యదృష్టసంపదయెల్ల నీరణముపైననే నిలచి యున్నదని తలంపుఁడు.

సీ. మనకరంబులనుండి మహినిశత్రులచేతఁ
బడినస్వేచ్ఛకు నాస పడుదురేని
శత్రుల శరములు స్నానమాడిన సనా
తనుల రక్తము స్మృతిదప్పదేని
ధృతిబాసి బహుకళంకితమైనమీదు స్వ
కాంతలమానంబు నెంతురేని
దేశీయులందరితో సమానంబున
మగపుట్టువులతోడ మనెదరేని
తే. గీ. దండిగా జగత్సాక్షియా చండకరుఁడు
పశ్చిమదిశాతలంబునఁ బడకమున్నె
యతితర గభీర బాహుబలాన్వితులయి
విజయలక్ష్మీకళత్రులై వెలయవలయు.

మోరో—దేవా! రవంతసేపు మీరు శ్రమవాపుకొనుఁడు. నేనీలోన కొంచెము బోధింతును. ఓమొఘులారా! హరహరమహాదేవ్! మీ ముఖ్యరాష్ట్రప్రధానియగు మోరోపంతిల్లు చెప్పుచున్నాఁడు.

గీ. తొల్లి భరతఖండంబున దుర్విపాక
పతితులైనట్టి మీసాటి భరతసుతులు
నెత్తురులు కండలను గూడ నేలరాల్చి
చచ్చియును గాంచినారలు సద్యశంబు.

గీ. ఒక్కటే చావు వీరున కుర్విమీద
గలుగుగాని పిరికిపంద పలువిధముల
మృతినిగాంచునట్టి ఖలుండు క్షితిని బ్రదికి
యుండియును మృతినంది నట్లుండుగాదె.

మనకు జయము నేడవశ్యము లభ్యమగును. ఏమనిన, మన ప్రభువగు శ్రీ శివాజీ మహారాజే నేడు దండనాథుఁడై సేనలను న్వయముగా నడిపించుచున్నాఁడు. ఈ శ్రీ ఛత్రపతి శివాజీ ప్రభువు పంచ కల్యాణియగు శ్వేతాశ్వము నారోహించి,

సీ. స్వారాజ్యమునభక్తి సంధించు శాంతమై
గంభీరమగు ముఖకాంతితోడ
కాంతిమైమెఱయు బంగారంపు టొరనుండి
డంబుగాఁదోచు ఖడ్గంబుతోడ
శౌరమీసముతోడ గుదురుగా రిపుభీక
రంబైన బవిరి గడ్డంబుతోడ
పోటున కిరువది ముప్పది వీరుల
నిమ్మహిఁగూల్చు కుంతమ్ముతోడ

తే. గీ. చారుపింఛముగల్గు వేష్టంబుతోడ
పటుసమున్నత దివ్య రూపంబుతోడ

మానవాకారమునుఁ దాల్చి మహిఁజరించు
శివుఁడనఁగనొప్పు శ్రీశివాజీప్రభుండు.
(తానాజీ ప్రవేశము)

శివా—(మిగుల విస్మయముతో) తానాజీ! సింహగడ మేమయ్యెను? నీవెట్లు వచ్చితివి?

తానా—దేవా! దేవరకు సంపూర్ణజయలాభము చేకూరినది. రణము పూర్ణమైనది. జయము సమకూరె. అందుచే సింహగడమును నిర్భయముగా విడిచివచ్చితిని.

శివా—రణము పూర్ణమైన నింక నావంక సంతుల మేమి?

తానా—ఒక్కశూరసింహు డింకను శేషించినభటులతో కాయమెల్ల గాయాలుగాగా పోరుచున్నాడు. అతని యవసానమింక పాపఁ మరగడియలో నున్నది.

మోరో, తానా—జయ్! శ్రీశివాజీమహారాజుకూజయ్.

శివా—భవానీకృప మనయం దెట్లు సుప్రసన్నమై యున్నదో చూచితిరా?


(తెరలో సేనలు శ్రీశివాజీమహారాజుకూజయ్
అని కోలాహలము)

శివా—అవి జయమందిన భటుల కోలాహలములు. మనమావంక కరిగి జయశీలురగు భటులం బ్రశంసించి, యొక్కమారు శూర సింహునివంకకుఁ గూడ నరిగివత్తము.

(తెరవ్రాలును.)

రోషనార—సప్తమాంకము.

సంపూర్ణము.



రోషనార.

అష్టమాంకము.

(యుద్ధభూమియందు మోరోపంతు, ప్రి॥)

మోరో—ఓహో వీరమరాఠులారా!

గీ. విశ్రుతంబైన సంగ్రామ విజయలక్ష్మి
ఘాతకులటంచు నీతురకలఁ ద్యజించి
మనల వరియించె గావున మహ్మదీయ
రక్తపాత మింకేమిటికి? రణమునేల?

రిపుసేనలం దారుభాగముల నైదుగతించెను. అరిచమూపతు లెల్ల హతాసులైరి. పాపము మీర్ జుమ్లా పారిపోయె. శూరసింహుఁడు మాత్రి మనుపమాన శౌర్యముతోడ సంగరకేళి సల్పి పండ్రెండు గాయములు కాయమునందోఁప, నింక వీరశయనా లంకారము చేయుచున్నాఁడు. ఇకమనకు నిర్భయము. నిర్భయము. మీరందఱును రాజగడమున కరగి మహారాజుగారి రాకనుఁ బ్రతీక్షింపుఁడు జయ్! శ్రీశివాజీమహారాజ్‌కీ జయ్! ఆహా రక్తసిక్తాంగకములచే రౌద్రిరసమును వెదలఁగ్రక్కుచు భీషణుడై యున్నను, మనోహరమైన మూర్తిగల యీబాలుఁడు శూరసింహుఁడు కాఁడుగదా! చాటునుండిచూచెదను.

(రక్తసిక్తాంగకములతో తూలుచు రోషనార ప్రి)

రోష—

ఉ. సైనికులెల్ల నేడు యమసన్నిధిఁజేరిరి సంగరంబునన్
సేనోకదాననే మిగిలి నింద్యములౌ నసువుల్ వహింతునే
ప్రాణమికేల? మాన మనివారకమైచన దేహమెల్ల న
క్షీణతరారుణంబయి నశించెను రక్తము మాంసయుక్తమై.

గాయంబులు చురుకు చురుక్కుమని బాధించుచున్నవి. దేహమున నీసమంతైన బలములేదు. శివాజీపైగల విద్వేషాగ్నియా! ఇంకను రవులొ్కనుచునే యున్నది. ఇదిచల్లారుటకు మార్గమేది? రణమున రామసింహునిఁజంపి రామోజీయాత్మజుని శివాజిని హతమార్చి యస్మన్మానసమునకును శాంతికలుగలేదు. రోషనారాప్రతిజ్ఞా తేజమా! విధిప్రాతికూల్యమున నెంతని స్తేజమైపోతివి!

సీ. ఆనందమొందుదు నా? మృత్యుదేవత
నాలింగనముజేయ నయ్యోననుచు
దుఃఖింతునా? నాదు దుస్థితిం దలపోసి
యకట! ద్వేషాగ్ని చల్లారెనంచు
జపియింతునా? విశేషంబగు ననురక్తి
నాప్రాణనాథుని నామజపము
మరువయత్నింతునా? మాటికిన్స్మృతిని వి
ద్వేషాగ్నిదరికొల్పు విభు విరక్తి

తే. గీ. యకట! పంచత్వ మాసన్నమయ్యె సుస్థి
రత్వమునుగాంచలేక వీరప్రతాప

కలిత దావాగ్ని శిఖలచే గాలుచున్న
హృదయమిక మీద సచ్ఛాంతి నెటులగాంచు.

(కూరుచుండును.)

మోరో—(స్వగ॥) ఆశ్చర్య మాశ్చర్యము! పురుషవేషము దాల్చిన భీకర భైరవీమూర్తివోలె రణ మొనర్చి యెవ్వతెయో మరణాసన్న యైనది. ఈవార్త మాప్రభునకుఁ దెలిపెద.

(నిష్క్రమించును.)

రోష—అకటా! దాహము. మిగుల దాహము. ఏమియిది! దిశల నంధకారవ్యాప్త మగుచున్నది. సూర్యాస్తమయ సమయమా! కాక బలహీనతచే నాకన్నులు తిరిగి మూతలు పడుచున్నవా! (మేనును తడవుకొని) ఆహా! ప్రబలరక్తపాతము! వామ భాగంబున నింకొక గాయ మొక్కడిదో! అకటా! మణిబంధమునఁ గూడ గాయమైనది. కాయ మంతయును సూది మోపుటకైన నెడములేని గాయములు. అంతయును రక్తమయము. మహాభయంకరదృశ్యము. ఇంత రక్తము కడవలకొలది స్రవించినను నేను బ్రతికియుంటినా! అట్లయిన నాది నిజముగా మొండి ప్రాణమే. భరింపజాల. భరింపజాల. శరీరమున రోమకూపముల నుండి వెడలు భయంకర తాపమును భరింపజాల. శరీరమున నిమంటలు పొగలు లేచుటకు గతమేమో కదా! ఒడలి కగ్ని యంటుకొనెనా! కాదు. ఇది గాయముల బాధయై యుండును. సహింపరాని బాధ. అబ్బా! మనుష్యప్రాణి యెన్నడైన నింతటి యాతన ననుభవించి యుండునా! కనురెప్పలు కటకటా! కారణము లేకయే ముడింగిపోవుచున్న

వేమి ? కారణమూ ! కారణమూ ! కారణము వేరేమి కావలయును ? రణమే ఘోర కారణము. అస్మత్ప్రాణ మారణము. శాత్రవవిజయ ధారణము. యవనసేనా విదారణము. జగమంతయు నంధకారపరిపూర్ణము. దాహము దాహము. (కనులు మూసి తటాలున లేచి) పిరికి పందలారా ! రణము విడిచి పారెదరేల ? వలదు. నిలుడు ! నిలుడు !! ఇదే! నేను వచ్చెదను.

(లేవబోయి మూర్ఛిల్లును.)

(శివాజియు, మోరోపంతును, ప్రవే॥)

శివా—(అతిత్వరముగ జూచి) అయ్యయ్యో ! ఎవ్వరో యనుకొంటిని. ఈమె రోషనారా ! (కన్నీరుగార్చి) అయ్యో ! తమరరిగి యొక వైద్యుని గొనివచ్చెదరా ?

మోరో—భాగ్యము (నిష్క్ర॥)

శివా—(నాడిచూచి) ఆహా ! నాడి మందముగ నున్నది. ఆలసింపం గూడదు. ఇంచుకజలమైన దాగించెద (అట్లు చేయును.)

రోష—(కనులు విప్పి శివాజిని చూచి.) ఆ ! ఆ ! ఎవరు ? ఎవరు ? శివాజియా ! (కత్తి గూర్చి తటాలున లేచి) తుదకు నాకరవాలముల భస్మము గావచ్చితివా ! నాగర్భశూలమా ! ప్రబలశాత్రవా ! రమ్ము రమ్ము. నీయంతట నీవ నీవ నాచే జిక్కితివా ! ఎంతకాలమునకు లభించితివి. ఇప్పటికిగదా నా శాత్రవం బారెను. నా ప్రతిన తీరెను. నా ఆనందము మీరెను. ఎవ్వని నాశనమునకై యీరణము నతిప్రయాసమున సమకూర్చి సంగ్రామభూతమునకు నారక్తప్రాణములను ధారపోసితినో యాశివాజీ.

ఇంక యావనులకేదీ పరాభవము. ఏదీ పరాజయము. మరాఠీలకిక నెక్కడిదీ జయము! ఓ ప్రణయరసహీన శుష్కమానస కాసారా! ఓ కృపార లవవిదూరా! మన్మానసాంతర మోహ ప్రభావిదారక ఘోరాకారా! మాంగల్యసుఖసంహారా! నా చేజిక్కితివిక నెట్లుబోయెదవు, ఓ కాండమొలుకా! నీ వేకొండల దూసెదను చంపకమానను రమ్ము. ఇదే నాకరవాలము. త్వదీయశిరః కర్తనమునకాయత్తమైయున్నది. నీశిరము నిమ్ము రమ్ము. (కత్తినెత్తును)

శివా—(కత్తినడ్డుకొని చిఱునవ్వు నవ్వి) వీరవనితా! రోషనార! ఎంత సాహసించితివి. మంచిది. నాశిరంబిచ్చెద నల్లగైకొనుము. కాని, బహువీర భటసంహారముచే మొక్కవోయిన మీకరవాలము నా యెదుట తలను నఱుకజాలదు. ఇదిగో నా కరవాలము. దీనితోడనే సంహరింపుము. (కత్తి నీయబోవును.)

రోష—(నిరాశతో తన కత్తిని బారవైచి) హా! శివాజీప్రభూ! ఇట్టి మహాగాంభీర్యవంతమగు నీహృదయమును నీయనిర్వాచ్య సౌందర్యమును మెచ్చినా ఈనారీమణి దుర్బలమానసము నీయందు సంలగ్నంబయ్యెను. అట్టిమానసమునకేలకీ కత్తిపోటు? ఏమి యీ హృదయాంతర క్షోభము! విలయభీల కల్లోలము ఆఁ ఆఁ నిలువుము. నిలువుము. ఇది యదనుకాదు. (కన్నులు మూసి) హృదయమున నేదియో గుబులుబయలుదేఱుచున్నది. నామనశ్చక్షువునకు నిర్మలశరత్కాలసాంద్ర చంద్రికాప్రసారమువలె దురాలోక విరాజమానమగు మహాతేజము దృశ్యమగుచున్నది. నిలువుము. నిలువుము. (కన్నులు విప్పి) తెలసె.

తెలిసె. ఇంతవరకు నామది నాక్రమించి యీమోహ నిబిడాంధకారముం గప్పిన దుర్వికార ద్వేషముం జీల్చుకొని, సహజమై సంతతానంద ప్రదమైన శీతలానురాగ సాంద్ర చంద్రోదయ ముదయమగుచున్నది. మనోహరా! నా మానసచోరా! నీకై గత్తి నెత్తిన హింసారూప పిశాచశ్శక్తిని క్షమింపవా! (మూర్ఛిల్లును.)

శివా—(ఉపచారము చేయుచు) అయ్యయ్యో! వైద్యుడింక నేలగా లేడు. పాపమీవనిత కంత్యకాల మాసన్నమాయెను కోటలోని కంపుదునా? గాయములు రేగునేమో. ఏది గత్యంతరము. (కొంచెమూగి) ఆహా! ఈమె పల్కులచే నా మానస మహా క్షోభము పాలగుచున్నది అగ్నిసన్నిధిని నవనీతముకరణి నాహా నల సదృశంబగు నీమానినీమణి యుదంచితప్రణయ సంప్రాప్తమానస సన్నిధానమున, నామది కరగి నీరయి ప్రవహించుచున్నది. అక్కటా! అసూర్యంపశ్య యగు నబలాబలామణి నిర్వక్ర పరాక్రమవిజిత సకల భారతమండలుండగు బాదుషా యంతటి వానిసహోదరికి ఈ పురుషాకారము ఈ ఖడ్గ కవచధారణము ఈ రణరంగ విహారము ఈ రవాల నడచాలనము ఈ రక్తపానము కఠినశిలా సమాకీర్ణ రణరంగ భూశయనము నామూలమున గదా సంభవించెను. నన్ను ప్రేమించుటగదా యీయాకాంత యనావ శమునకు గురియ్యెను ఓప్రేమా! ధన్యా నీ పేరిట ఇంతటి విపరీతశక్తి నిక్షిప్త యైనదన్న మేలకొనసగితివి! ఐసంగినదాంపత్యమెడ మతాంతరునిపై నిట్టి యవాచ్యావ్యాజ ప్రణయమేల సమకూర్చితివి! సమకూర్చితివిపో నాహృదయము నేల కేవల ఖాండవముగ గావించితివి! ఇదియెల్ల నీభక్తుడనగు నన్ను శోధించుటకా! కాక

వేధించుటకా! అడియుగాకున్న నీకాంతనిట్లు బాధించుటకా? ఓమాతా! పవిత్రా! నీ కుపహారముగావలసిన నాప్రాణ పంచకముం బెనుకుంభముఁ వలెను రక్తము నాజ్యమువలెనూ నిరాటంకముగ ధారపోసి నీకు మనస్సంతృప్తినిఁ గావించి యుందునుగదా! అంతియుకాని నామతమును నావర్ణాశ్రమధర్మములను నాయాశ్రమశీలమును నీకొఱకై నను విసర్జింపనోప. తల్లి ఇంకనైన నీవక్షీణమానుము.

రోష—(కన్నులు దెఱచి) వలదు. నన్ను వీడవలదు. నాకు స్వారాజ్యప్రాప్తి. నీకు స్వారాజ్యప్రాప్తి క్షణమాగుము.

శివా—వీరనారీమణీ! రోషనారాఁ నేనిందేయున్నాను.

రోష—(మెల్లగా లేచి) ఉండుము. నాకూరక విసరకుము. నీనుకుమారాంగకములు నొప్పిపుట్టును. మనోహరాకారా! ఒక్కమాట చెప్పుము. నన్నిప్పటికైన నీవు ప్రేమించితివా! వలదు. అందులకై నేను ప్రత్యుత్తరమును వాంఛింపలేదు. నీవు ప్రేమించితినంటివా నీప్రేమ ననుభవింప నేనేల బ్రతుకనైతిననియు ప్రేమింపనంటివా వెనుకటికన్న నధికముగను నేను దుఃఖమందుదును. కావున నీఘోరమైనప్రశ్నకు నీవుత్తర మీయనేవలదు. ఇప్పటికిని నీవు నన్ను ప్రేమించుచునే యుంటివను మానసికానందముచేతను నీసాన్నిధ్యమున మృతినందుచుంటినను బహిర్గతానందముచేతను సంపూర్ణసంతృప్తిని జెందుచున్నాను. నాయంత్యకాలమున నాయంతరాత్మకిదియే శాంతి. ఈశాంతి హృదయముతోడనే నీసమీపమున నస్వానందమున నిద్రింపనిమ్ము. భూమియో కన్నులలో గిర గిరఁ దిరుగుచున్నవి. (నవ్వి)

దేవతలారా! దేవకన్యకలారా! శాంతి శాంతి. మీరించుక మీవిమానమును నిల్పుడు నిల్పుడు. (శివాజిని చూచి) నామ నోహారా నీవిచ్చుటనే యుంటివా! ఇంక నా ప్రాణములకెంతో విరామము లేదు. నాయవసానకాలాభీష్ట మొకటిగలదు. అది ప్రియవిషయము కానిచో దీర్చెదవా!

శివా—తప్పక తీర్చెదను.

గోప—ఆకసంబడు తీగెలతో నొకతీగెను దెచ్చి నాకిచ్చెదవా!

శివా—(నిష్క్రమించి తీగెలతో ప్ర॥)

గోప—(లతను తీసికొని) మహారాష్ట్రసార్వభౌమా! నాకింక నైదు నిమిషములు గడువుగలదు. నాతుదివాక్యములను వినుము. పరభామలను మాతలనుగా బరిగణించు పరమపూజ్యుడు ఏకపత్నీవ్రతుడు డెవ్వరని భావిజనంబులు ప్రశ్నింతురేని నీ నామమును వారలుత స్మరింతురు గాక! హిందూమతసాంప్రదాయములను నిలిపిన సద్ధర్మావలంబి యెవ్వరనిన నీనామము జపింతురు గాక! ధీరశాంతిగుణోపేతుడై రణమున బిరికికండలేని వీరుడెవ్వరనిన నీనామము దలంతురుగాక! నీయట్టి జితేంద్రియునకు నీయట్టి భారతపుత్రునకు నీయట్టి స్వరాజ్యసంపాదన దీక్షాబద్ధకంకణునకు నిరంతరాభ్యుదయ పరంపరలు గలుగుగాక! ఓరాజా! శ్రీరాముని యనంతరము పాండవుల యనంతరము మరల మీదేశస్వాతంత్ర్యమును రక్షించినవాడు శ్రీశివాజీ మహారాజొక్కడే. పవిత్రములగు సప్తనదీజలంబులతోడ భూసురాశీర్వాదములతోడ సకల హిందూసామ్రాజ్యాభిషిక్తుడవయ్యెదవు. శ్రీ శివఛ్ఛత్రపతీ! నీసామ్రాజ్యాభిషేకమును గన్నుl

లార గాంచుభాగ్యము నాకు లేదుగదా! అందుచేత నిన్ను ప్రేమించి నీప్రేమభిక్షుకునై నిరాకరింపబడి నీకు ప్రేమబలి నిచ్చుచున్న నాయాత్మశాంతి కొరకు నా ప్రాణములుండగనే నిన్ను ఛత్రపతింజేయుదును. నీలలాటమునకు నారక్తమే సిందూరాలంకారము. ఈలలాటకిరీటమే నవరత్న కిరీటము. నా ప్రేమవాక్యములే నీకాశీర్వాదములు. శివఛత్రపతీ! మహానందముతో సలాములు. ఇక నేను పోవుచున్నాను. సెలవు శివాజీ ప్రభూ సెలవు.

శివా—(నవ్వుచు సలాములుచేయును.)

రోష—దేవకన్యకలారా! ఇక నా సర్వకార్యములునునైనవి. ఇక రండు రండు. సంసిద్ధనైయున్నాను. ఛత్రపతీ! స...లా... ము,..లు... నన్ను మరచిపోకు ....మర ....

(మరణించును.)

శివా—(కన్నీరు నించును.)

(తెరపాలును.)

రోషనార—అష్టమాంకము.

సంపూర్ణము.

అనుబంధములు.

1. రామసింహుఁడు.

కన్నడ—ఆదితాళం.

ఏడుగడిన క్షామములే । ఎందుజనిన । శోకములే । హిందూ సామ్రాజ్యమందునా - అ అ అ అ అ అ॥ ఏడు॥

శిందియుడౌ నాలంఘిగ । నిష్ఠురపరిపాలనమున జంఘుర కష్టములు ప్రజల బాధబెట్టుచుండగా॥

పరికటిత దురితాశయుండు । పాపమానసుండతండూ - సకలంకుడు మ్లేచ్ఛవంశ సంభవుం డసాధ్యుడతం॥ డెందు॥

2. రామసింహుఁడు.

సురట—ఆదితాళం.

ఎంతయును కృతార్థుఁడనయితిని । వల । నంతతోలగె స్వాతంత్ర్య రథమునకు॥ నె॥

సంతసమునసే । సహాయమును మీ । సమంతవారివలన నేను గోరితి నంతయు సఫలంబయ్యెను నేటికి । స్వాంతమానంద సంభరిత మయ్యె॥ నెం॥

3. రామసింహుఁడు.

కేదార—ఆది.

అస్మదీయ జన్మారంభంబున నగ నాజన్మ స్వతంత్రమూ॥ అ॥ భస్మముగు వనుక।వనుల చేతనవ । హరింపబడనిది । యశోభరంబిది॥ యశ॥

పరరాజులపద పరిచర్యజేసి । పరసాన్నంబాహరించుటేలా। కరవైనను నాగంజికూడు హిత। కరంబు దివ్యమ। ధురప్రదంబగు॥న॥

4. కోమనార.

బీన్‌ఫలాస్—రూపకం.

ఆ | హా | మధుర మధుర మీసుంద | రాకారమారా॥ ఆ॥ మోహాకా | సారసీమ | మునుగజేసె నామదిన్ | మునుగజేసె నామదిన్॥ ఆ॥

సురుచిరసౌందర్యమూ | వి | శుభ్రమనోహార్యమూ | పరమానంద ప్రదంబు | పౌరుషప్రధానవదన॥ మా॥

5. కోమనార.

కమాచి—ఆదితాళం.

ఇటునాదెనకీ మహానుభావుం | డేగుదెంచుచున్నవాడు శుభకరు॥ ఇటు॥ పటుతరగతినా | తనువవశమయ్యె | ప్రాణపంచకము చలియింపసాగె॥ నిటు॥ ఏమిభా | షింతునో | ఏటులమదిగ | రంతునో | కామితంబు నామహాత్ము | కర్ణంబునవేతునో॥ ఇ॥

6. రోమనార.

బీన్‌పలాస్—త్రిశ్రగతి.

మోహనాకారమూర్తి | సాహసోదారకీర్తి | ఆ ఆ ఆ ఆ ॥ మో॥ ఈరేడులోకంబు | లందునెందు గనుఁగొనినన్ | శూరుడు | రణధీరుడు సువిచారుడు | గన | రాడు విమల॥ మో॥

ప్రవిమలకాంతి భరమగు స | దాకారమూ | పావనతనూ | ఏలనింకజాగు న | న్నేలుకొమ్ము | ప్రేమలిమ్ము॥ మో॥

7. రోమనార.

శ్రీరంజని—త్రిశ్రగతి.

ఏలా | యింత | యాలుకా | శ్రీలోలా | రాజచిలుకా॥ ఏలా॥ పాపపుణ్యభేదములను | భావంబున దలపనేల | పావనకర మిహాసా

ఖ్యము పాటింపక యుంటమేల ? కోవిదుంతవఖలమునకు | గుణధుర్యు౦డ | వా_ర్తిహరుడ॥ ఏ॥

8. శివాజీ.

ముఖారి—రూపకం.

అమ్మా | నా | హితమునుచేకొమ్మా | మా | యమ్మవగుదువమ్మ తగ | దిమ్మహిబల్కుసుమ్మా॥ అ॥

ధర్మాధర్మవిహీనత౦ - దనయుడననుఁగోరఁ దగునె | నిర్మలమగు నీసుకీర్తి | నీటగలుప౦గావగునె | కర్మపాశమిటుల నిన్ను ఘనదురంతదుర్గతులకు | నిమ్మాత్మకిని లాగుచుండె | నెరిగిమసలుకొనుమమ్మా॥ అ॥

9. రోషనార.

బ్యాగ్—ఆది.

నెలతలుగోరిన | వలవని పలుకట - నీకులంపుమరియాదా॥ నె॥
ఆఁఘువిచారా | సలలితమారా | యూలింగన మిడరాదా॥ నె॥

సుందరుఁడవనుచు | శూరుఁడవనుచును | పొందుగోరితిని సుకుమారా | వందనములు సలి | పెద పేదనగుచు | వలదనుటిదియొకమేరా॥ నెలత॥

10. శివాజీ.

కన్నడ—ఆదితాళం.

వినఁజాలనింక నీఘోషా | ఇటు | చనునొకో | మొగలతూషా॥ వి॥

ఏకసతీవ్రతం | నిటులబలుకగా | నేటికి సరినీభాషా॥ వి॥ పరిపూర్ణమనో | భావముదెలిసెను | మారువగదమ్మ త్వతిషా॥ వి॥

11. రోషనార.

మోహన—రూపకము.

ఇంతకఠిన మానసము| వహింతువనుచు నెఱుగనైతి| వంతగించి నిను నశింపజేతుగా | చూతుగా| నీప్రతాపమెంతఘనమొ ఆఆఆఆ॥ యింత॥

పదములంటి | వేడుకొంటి | బ్రతిమాలితి | నిలవ్రాలితి | గతినిదూలి | హితవుమాలి | కఠినహృదయ | దయాశాలి | వా |హా | హా | హా॥ ఇం॥

నీకులము సమూలముగా | నాశులమొనరింపకున్న | ప్రాకటముగ ఫాదుషాహ బహినినిగా ననుకొమ్మా॥ ఇం॥

12. రాజాక్.

బ్యాగ్—తిశ్రగతి.

•వహ్వా | దీస్కి సూడు | దీన్మజాకి సూడు | దీన్ని దాకిసూడు| థోడా | తాగిసూడు | ఈఘుట్టల్కి | సెట్టుల్కి | ఘిర్ఘు ర్ఘరూతాయి॥ దీస్కి॥

సప్తసముద్రాలు | సారాయిఘూవాలే | ఖాల్వాలనీల్లన్నీ ఖల్లయిపారాలి | ఘూసుథాకీషూస్తే | ఘుంజాయిూకావాల | మత్తీతాక్తే నల్లమందయ్యిపోవాలె॥ దీ॥

18. దావూద్.

ఫీలు—ఆదితాళం.

నీకీ షూస్తే హాడావాడ్| మాకీషూస్తే మఘూవ ఖా నీకీషూస్తే బందూక్ లేదూ | మాంకీ షూస్తే బందూక్ వుండీ॥ నీ॥

నీకీ షూస్తే ముచ్చిలేచ్ | మాకీ ఖాకీ ఖూ— -దీ॥ నీ॥

నీకీషూరత్ ఖాగావుందీ | మాకీ హావక్ నీ- -తే॥ నీ॥

64. రజాక్.

ముద్దుల్కు తిన్పించు ప్యారీ । ప్యారితోరె॥ ము॥

ముద్దుల్కు తిన్పించి। మోహముల్కీ సూపించీ । యిద్దర్కీ జోడీ బనాయించూ । తేరి । ముద్దుల్కు తిన్పించు ప్యారీ॥ ము॥

ఘోడాకీ తెస్తాం । ఖూబుండా బెట్టాం । గిరుగ్గిన వూరంత వూరేగి వోస్తాం । మంచి । హల్వాకీ । పాన్సుపారీకీ । పూరీహల్వాకీ । ఆలూ ఘోషుల్కీ । మంచిషారాబ్కీ । ధాగించి । ధిన్పించి । సోఫామేసోతాం॥ ము॥

పెండ్లిసేసుఖుంటాం । పిల్లల్కీ ఖంటాం । పిల్లల్కీ జల్లల్కీ పోషించుఖుంటాం । టం టం టం । టం టం టం । టం టం టం ఠం॥ ము॥

సంపూర్ణము.





మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA129B102
పుస్తకం పేరు	రోషనార
తారీఖు	30/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	101
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
MISSING PAGES	NO
తయారు చేసినది	Soumya
పేజీలు విడదీసినది	Soumya
SCAN	S.Lakshmi
పరీక్ష చేసినది	NANDINI
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good